

తిరుపతి శ్రీ కపిలేశ్వరాలయంలో చండీయాగం

Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS

irspublications12@gmail.com

సోమవారం 11 నవంబర్ 2024 తిరుపతి

సంపుటి 1 సంచిక 142 పేజీలు 08 వెల: రూ.6.00

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

# తాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తాం

## ❖ ప్రతి గ్రామానికీ బీటీ రోడ్ల నిర్మాణం ❖ పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి ❖మహబూబ్‌నగర్‌లో సీఎం రేవంత్ రెడ్డి

**ఆత్మకూరు-సూర్య వాస్తవం**

సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని, పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం కురుమూర్తి బ్రహ్మోత్సవాలకు సీఎం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానానికి రూ.110 కోట్లతో నిర్మించనున్న కారిడార్ రోడ్డు, ఘాట్‌రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. వారం క్రితం స్థానిక ఎమ్మెల్యేలకు ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశామన్నారు. సుమారు 900 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ దేవాలయానికి పేదల తిరుపతిగా పేరుగాంచిందని, ఈ పుణ్యక్షేత్రానికి ఎంతో విశిష్టత ఉందని తెలిపారు. అయినా ఇక్కడ వసతుల కొరత ఉందని, అందుకే దేవాలయ అభివృద్ధితో పాటు రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా స్థానిక ఎమ్మెల్యే సూచనలతో నిధులు మంజూరు చేసినట్టు చెప్పారు. వలసలకు మారుపేరుగా ఉన్న పాలమూరు జిల్లాలో కిలోమీటర్ల కొద్ది కృష్ణమ్మ ప్రవహిస్తున్నా గత పాలకుల నిర్లక్ష్యం వల్ల, ప్రాజెక్టులు పూర్తి కాకపోవడంతో ఇప్పటికీ ఇక్కడి ప్రజలు వలసలు వెళ్లడం దురదృష్టకరమన్నారు. సాగునీటి ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలుగా నెహ్రూ



అభివర్ణించారని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం అసంపూర్తిగా ఉన్న నెట్టెంపాడు, పాలమూరు, తదితర అసంపూర్తి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని స్పష్టంచేశారు. మక్తల్, నారాయణపేట ప్రజలు సాగునీరు లేక ఇబ్బంది పడుతున్నారని, ప్రాజెక్టులు పూర్తిచేసి కృష్ణానీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా సాగునీటిని అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కొందరు అభివృద్ధిని ఆడ్డుకోవడానికి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, వారిని తన జిల్లా ప్రజలు క్షమించరని అన్నారు. ఒకవేళ అడ్డుకుంటే జిల్లా చరిత్ర హీనులుగా మిగిలిపోతారని చెప్పారు. పాలమూరు జిల్లా నుంచి 2 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అమరరాజా కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్నట్టు తెలిపారు. బీటి రోడ్డు లేని గ్రామం, తండా రాష్ట్రంలో ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. విద్యా వైద్యం, ఉపాధిపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహాతో ప్రతినెలా సమీక్ష చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర్ రాజ నర్సింహ, ఎమ్మెల్యేలు జి మధుసూదన్ రెడ్డి, డా. వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ సుధాకర్ రెడ్డి, సీతా దయాకర్, మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర, జిల్లా ఎస్పీ జానకి, ఆలయ చైర్మెన్ గౌని గోవర్ధన్ రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

## లూటీ చేసిన సొమ్ములు కక్కిస్తాం



**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం**

కాంగ్రెస్-జేఎంఎం కూటమిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిప్పులు చెరిగారు. ఇసుక మైనింగ్‌లో కోట్లాది రూపాయలను నేతలు దోచుకున్నారని, వారి వద్ద కుప్పలుతెప్పలుగా నోట్ల కట్టలు బయటపడ్డాయని చెప్పారు. ఈ దోచుకున్న సొమ్మంతా ప్రజల సొమ్ము కాదా? అని ప్రశ్నించారు. ఆ సొమ్మంతా రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కక్కిస్తామని, అవినీతిపరులను కఠినంగా శిక్షిస్తామనని హామీ ఇచ్చారు. ఈ పోరాటాన్ని కోర్టుల ముందుంచుతామని, మీ సొమ్ము మీకే వెచ్చిస్తామని స్పష్టం చేశారు. జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బొకారోలో ఆదివారం నాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని ప్రసంగిస్తూ, ప్రజల ఉత్సాహం చూస్తుంటే జార్ఖండ్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు తథ్యమని తాను భరోసాగా చెబుతున్నానని అన్నారు. కాంగ్రెస్-జేఎంఎం కూటమి ఓబీసీల ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని చేస్తోందని, ఉపకులాలను ఉసిగొలుపుతోందని మోదీ ఆరోపించారు. ఛోటానగర్ ప్రాంతంలో 125 ఓబీసీ ఉప కులాలు ఉన్నాయన్నారు. అంతా కలిసి ఉంటేనే అందరికీ క్షేమమని అన్నారు. 2004 నుంచి 2014 వరకూ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, సోనియాగాంధీ దీనికి సారథ్యం వహించారని గుర్తుచేస్తూ, పదేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం 80,000 కోట్లు జార్ఖండ్‌కు కేటాయించిందని చెప్పారు. 2014లో మోదీకి

- మిగతా 2లో..

# ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలి

## - నామినేటెడ్ పదవులు పొందిన వారితో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

**అమరావతి -సూర్య వాస్తవం**

పొలిటికల్ గవర్నెన్స్‌ను దృష్టిలో పెట్టుకుని నామినేటెడ్ పదవులకు ఎంపిక చేశామని ఆ పదవులు పొందిన నేతలతో టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. అందుకే ఇచ్చిన పదవులను బాధ్యతగా భావించి ప్రజల కోసం పనిచేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పార్టీకి, ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని సూచించారు. నామినేటెడ్ పదవుల రెండో జాబితా శనివారం విడుదలైన సంగతి తెలిసిందే. పదవులు పొందిన నేతలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆదివారం చంద్రబాబు ఒక ప్రకటన విడుదల చేశారు. పొలిటికల్ గవర్నెన్స్‌తో మరింత కచ్చితత్వంతో క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా ప్రజలకు సేవ చేసే అవకాశం ఏర్పడుతుందన్నారు. పదవుల ఎంపికపై సుదీర్ఘమైన, పటిష్టమైన కసరత్తు చేశామన్నారు. ఎంతోమంది అశావాహులు ఉన్నా కష్టపడ్డ వారికి న్యాయం చేయాలనే అంశం ప్రాతిపదికగా ఎంపిక చేశామని వివరించారు. పార్టీ కోసం చేసిన పోరాటం, కష్టం, త్యాగం, పనితీరు, విధేయత, క్రమశిక్షణ ఆధారంగా ఈ ఎంపికలు జరిగాయని పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో సరైన వ్యక్తికి సరైన చోట టిక్కెట్ అనే విషయంలో అనుసరించిన విధానం మంచి ఫలితాన్ని ఇచ్చిందని తెలిపారు. పదవుల విషయంలో కూడా అదే సూత్రాన్ని అవలంభించామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ దాష్టీకాలను ఎదుర్కొని ఐదేళ్లు ధైర్యంగా నిలబడిన వారికి ఎక్కువ



ప్రాధాన్యం ఇచ్చామని వెల్లడించారు. కేసులు, దాడులు, వేధింపులకు గురైన వారిని గుర్తుపెట్టుకుని గౌరవించామన్నారు. ఎన్ని సవాళ్లు వచ్చినా నిలబడి పోరాటం చేసిన వారికి, మహిళలు, యువతకు అవకాశాలు కల్పించామని వివరించారు. బూత్ స్థాయి కార్యకర్తలకు రాష్ట్రస్థాయి పదవులు ఇచ్చే ఏకైక పార్టీగా టిడిపి నిలుస్తుందని తెలిపారు. చాలా మంది బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జులు, గ్రామ, వార్డు అధ్యక్షులకు రాష్ట్ర స్థాయి పదవులు ఇచ్చామని పేర్కొన్నారు. రానున్న రోజుల్లోనూ మరిన్ని పదవులు ఇస్తామని వెల్లడించారు. ఐదేళు ్లగా పార్టీ కార్యక్రమాల నిర్వహణలో, మెంబర్‌షిప్ కార్యక్రమంలో, పార్టీ నిర్దేశించిన ఇతర లక్ష్యాలను చేరుకున్న వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చామన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే మారుమూల గ్రామంలో ఉన్న వారికీ పదవి లభిస్తుందనేది ఈ పోస్టుల ద్వారా మరోసారి అందరికీ అర్థమైందన్నారు. ఇంకా చాలా మంది పార్టీ కోసం శ్రమించారని, పనిచేసిన వారికి న్యాయం చేసే క్రమంలో జరిగిన తొలి ఎంపికల్లో అవకాశం పొందారని నాయకులనుద్దేశించి పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఇతరులకు కూడా తగిన విధంగా అవకాశాలు కల్పించి, గౌరవిస్తామని వివరించారు. ఇంకా చాలా మందికి కార్పొరేషన్ల డైరెక్టర్లుగా, ఇతర పదవులు ఇస్తామని హామీ ఇచ్చారు. పదవులు వచ్చిన నాయకులు, యువత రెండేళ్ల పదవీ కాలాన్ని సమర్థవంతంగా ఉపయోగిం చుకోవాలన్నారు. సింపుల్ గవర్నమెంట్, ఎఫెక్టివ్ గవర్నెన్స్ అనే తమ నినాదాన్ని గుర్తుపెట్టుకుని ప్రజలతో మమేకమై పనిచేయాలని సూచించారు. పదువులు వచ్చిన వారు ప్రజలతో మరింత సౌమ్యంగా, గౌరవంగా ఉండాలని, అహంకారం, హడావుడి కనిపించకూడదని సూచించారు.

## పోటా పోటీగా
## మహారాష్ట్ర మేనిఫెస్టోలు



**ముంబై-సూర్య వాస్తవం**

మహారాష్ట్ర ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీలు ప్రచార కార్యక్రమాలను మరింత ఉధృతం చేశాయి. పోటాపోటీగా మేనిఫెస్టోలను కూడా విడుదల చేశాయి. ఇవాళ ఉదయం బీజేపీ సారథ్యంలోని కూటమి మేనిఫెస్టో విడుదల చేయగా.. కొద్దిసేపటికే ప్రతిపక్ష కూటమి మహా వికాస్ అఘాడి కూడా మేనిఫెస్టోని ప్రకటించింది. తమ కూటమి అధికారంలోకి వస్తే మహారాష్ట్రలో కుల గణనను అమలు చేస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుతం 50 శాతంగా ఉన్న రిజర్వేషన్ పరిమితిని పెంచుతామని ప్రకటించారు. కూటమి ఎన్నికల మేనిఫెస్టోను ఖర్గే విడుదల చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. “మహారాష్ట్రలో కుల గణన చేపడతాం. తమిళనాడు తరహాలో 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని పెంచుతాం. కుల గణన ప్రజల మధ్య విభజన

- మిగతా 2లో..



## మహిళలు, చిన్నారులపై
# నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు
## హోంమంత్రి వంగలపూడి అనిత

**అమరావతి-సూర్య వాస్తవం**

మహిళలు, చిన్నారులపై నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని హెూం మంత్రి వంగలపూడి అనిత పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మంగళగిరిలోని పోలీసు ప్రధాన కార్యాలయం నుంచి శనివారం శాంతిభద్రతలపై ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా 'అదృశ్యం' కేసులలో గాలింపు చర్యలు వేగవంతం చేయాలని, అఘాయిత్యాలు జరగకముందే నివారణ చర్యలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌లు, కోర్టులతో బాధితులకు త్వరగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఛార్జిషీటు వేయడం, నిందితుల అరెస్టులలో జాప్యం లేకుండా చేసి నేరాలను నియంత్రించడంపై శ్రద్ధ చూపాలని నిర్దేశించారు. గంజాయి,

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని
మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## మహిళలు, చిన్నారులపై నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

డ్రగ్స్ నియం త్రణపైనా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇటీవల యాంటి నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ బృందం అక్రమంగా రవాణా చేస్తున్న 25 వేల కేజీల గంజాయిని పట్టుకొన్న సిబ్బందిని ప్రశంసించారు. ఈ కేసులో 373 వాహనాలను స్వాధీనం చేసుకోవడం, 2,237 మంది నిందితులను గుర్తిం చడంలో సిబ్బంది కృషి ఎంతో ఉందని చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులు పెట్టేవారిపై ఉక్కుపాదం మోపాలన్నారు. అసభ్య పదజాలం, అశ్లీల పోస్టులతో పేట్రేగిపోతున్న కొందరిని ఇప్పటికే అరెస్ట్ చేశామని, మరికొందరికి నోటీసులు జారీ చేశామని ఉన్నతాధికారులు హోంమంత్రికి నివేదించారు. ప్రత్యేక పోలీసు చట్టాలను ప్రయోగించి సోషల్ మీడియాలో ఉన్మాదుల్లా వ్యవహరించే వారికి గుణపాఠం నేర్పేలా కఠిన చర్యలు చేపట్టాలని హోం మంత్రి ఆదేశించారు. డిజిపి కార్యాలయంతో సహా ప్రతి జిల్లాలో సోషల్ మీడియా సెల్‌లను ఏర్పాటు చేసి బాధితులకు అండగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సిఎం, డిప్యూటీ సిఎం, హోంమంత్రిని ట్యాగ్ చేసి సోషల్ మీడియాలో న్యాయం కోరే బాధితుల సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి వారి సమస్యలను పరిష్కరించాలని సూచిం చారు. ఈ సమావేశంలో డిజిపి ద్వారకా తిరుమలరావు, ఇంటెలిజెన్స్ ఎడిజి లడ్డా, సిఐడి ఎడిజి రవిశంకర్, యాంటి నార్కొటిక్ చీఫ్ రవికృష్ణ, లా అండ్ ఆర్డర్ ఐడి శ్రీకాంత్, అన్ని జిల్లాల ఎస్పీలు, అదనపు ఎస్పీలు సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

## లూటీ చేసిన సొమ్ములు కక్కిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

కేంద్రంలో సేవ చేసే అవకాశం ఇచ్చిన తర్వాత గత పదేళ్లలో జార్ఖండ్ రూ.3 లక్షల కోట్లకు పైగా కేటాయించామని చెప్పారు. జార్ఖండ్ తామే ఏర్పాటు చేశామని, ఎక్కువ నిధులిచ్చాయమని, జారా?ండ్ అభివృద్ధి బాధ్యత తమ భుజస్కంధాలపై ఉందని చెప్పారు.

**ఒక్క బటన్ నొక్కితే చాలు...**

ప్రజల సొమ్ము ప్రజలకే ఖర్చుపెట్టాలని, అది ప్రజల హక్కు అని, వారికి పిల్లల భవిష్యత్తుకు సంబంధించిన హక్కు అని మోదీ అన్నారు. గతంలో కేంద్రం పంపిన నిధులు దారిమళ్లడం, అవినీతి చోటుచేసుకోవడం జరిగేదని, లూటీలు చేసే వాళ్లు ప్రతిచోట ఉన్నారని చెప్పారు. దీనిని అడ్డుకునేందుకే టెక్నాలజీని తెచ్చామని, ఢిల్లీలో ఒక బటన్ నొక్కితే నిధులు లబ్ధిదారుల ఫోన్లకు నేరుగా జమ అవుతాయని చెప్పారు. అధునాతన బొకారో రైల్వే స్టేషన్?ను త్వరలోనే ప్రజలు చూస్తారని అన్నారు. కాగా, ర్యాలీ అనంతరం 5.30 గంటలకు ఓటీసీ గ్రౌండ్ నుంచి న్యూ మార్కెట్ చౌక్ వరకూ జరిగే రోడ్ షోలో మోదీ పాల్గొంటున్నారు. జారా?ండ్ అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతలుగా నవంబర్ 13, నవంబర్ 20న జరుగనున్నారు. నవంబర్ 23న కౌంటింగ్ జరుగుతుంది.

## పోటా పోటీగా మహారాష్ట్ర మేనిఫెస్టోలు

(మొదటిపేజీ తరువాయి)

తీసుకురావడానికి కాదు. వివిధ వర్గాలకు చెందిన వారు మరింత ప్రయోజనాలను పొందేలా చూడడమే దీని ముఖ్య ఉద్దేశం" అని ఖర్గే పేర్కొన్నారు. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని శూన్యంగా చూపించారంటూ ఇటీవల ప్రధాని మోదీ చేసిన విమర్శలపై ఖర్గే ఘాటుగా స్పందించారు. నరేంద్ర మోదీ ఒక అబద్ధాల రారాజు అని ఆయన అభివర్ణించారు.

**మేనిఫెస్టో ఇదే..**

మహా వికాస్ అఘాడి ప్రకటించిన మేనిఫెస్టోలో వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి, ఆరోగ్యం వంటి రంగాలకు సంబంధించి ప్రధానంగా 5 హామీలు ఉన్నాయి. "మహారాష్ట్ర అభివృద్ధి కోసం మాకు ఐదు స్తంభాలు ఉన్నాయి. మా ఐదు హామీలు రాష్ట్రంలోని కుటుంబాల అభ్యున్నతికి దోహదపడతాయి. ప్రతి కుటుంబానికి ఏడాదికి దాదాపు రూ.3.5 లక్షల ప్రయోజనాలు లభిస్తాయి" అని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. మహాలక్ష్మి యోజన కింద మహిళలకు ప్రతి నెలా ప్రకటించారు. రాజస్థాన్‌లో మాదిరిగా రూ.25 లక్షల ఆరోగ్య బీమా పథకాన్ని మహారాష్ట్రలో అమలు చేస్తామని ఖర్గే తెలిపారు. ఉచితంగా వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. రైతులకు రూ.3 లక్షల వరకు వ్యవసాయ రుణ మాఫీ చేస్తామని మహా వికాస్ అఘాడీ హామీ ఇచ్చింది. కాగా రూ.3 లక్షలకు పైగా రుణాలను చెల్లించే రైతులకు రూ.50,000 సాయం అందిస్తామని తెలిపింది. నిరుద్యోగుల విషయానికి వస్తే గ్రాడ్యుయేట్ లేదా డిప్లొమా చదవిన నిరుద్యోగ యువకులకు నెలకు రూ.4,000 ఇస్తామని ప్రకటించారు.

## భాను ప్రకాష్‌రెడ్డికి ఘన సన్మానం

**తిరుపతి అర్బన్- సూర్య వాస్తవం:** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడిగా బీజేపీ నాయకులు భానుప్రకాష్ రెడ్డి రెండోసారి నియమితులయ్యారు. ఈసందర్భంగా తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో ఆయన మిత్రబృందం, బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం గౌరవ సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, బీజేపీ నాయకులు కోలా ఆనంద్, జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప తదితరులు విచ్చేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ యువ నాయకులు గవ్వల అశోక్, కిరణ్, నరసింహ, శ్రీను, వెంకట్ రమణ తదితరులు పాల్గొన్నారు.



# చేనేతలను అన్ని విధాల ఆదుకుంటాం

### - కొలనుకొండలో పద్మశాలి భవన్ కు శంకుస్థాపన చేసిన మంత్రి నారా లోకేష్

**తాడేపల్లి-సూర్య వాస్తవం**

కూటమి ప్రభుత్వంలో చేనేతలను అన్ని విధాల ఆదుకుంటామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కొలనుకొండ జాతీయ రహదారి సమీపంలో ఆదివారం పద్మశాలీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్(పి ఐ డబ్లు ఎ ) ఆధ్వర్యంలో చేపడుతున్న నూతన పద్మశాలీ భవన్ శంకుస్థాపన కార్యక్రమానికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పద్మశాలీ భవన్ కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేశారు. పద్మశాలీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ అధ్యక్షులు స్వర్గం పుల్లారావు దంపతులు పూజా కార్యక్రమం నిర్వహించారు. శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నారా లోకేష్ కు పీఐడబ్ల్యూఏ సభ్యులు, కూటమి నేతలు, కార్యకర్తలు మంగళ వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. 17 ఏళ్ల క్రితం విజయవాడలో ప్రారంభమైన పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్రవ్యాప్తంగా వివిధ సేవా కార్యక్రమల ద్వారా చేనేత కుటుంబాలకు అండగా నిలుస్తోందనీ అన్నారు.



అంతేకాకుండా పేద విద్యార్థులు, చేనేత కుటుంబాలకు దాదాపు మూడు కోట్లకు పైగా సహాయ సహకారాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ మంగళగిరిలో అంతర్జాతీయ ప్రమాణాలతో వీవర్స్ శాల ఏర్పాటుచేసి చేనేత కుటుంబాలకు అండగా నిలిచామన్నారు. చేనేత మహిళలకు పెద్దఎత్తున ఆధునిక రాట్నాలను పంపిణీ చేశామని ఆయన తెలిపారు.

పీఐడబ్ల్యూఏ చేప డుతున్న కార్యక్రమాలు, నూతన పద్మశాలీ భవన్ నిర్మాణానికి సంబంధించిన వివరాలను ఈ సందర్భంగా లోకేష్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కార్పొరేషన్, డెవలప్మెంట్ చైర్మన్ నందం అబద్దయ్య, టిటిడి బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకి దేవి, ఎమ్మెల్సీలు మురుగుడు హనుమంతరావు, పంచుమర్తి అనురాధ, టిడిపి తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, టిడిపి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.





Email ID: apccyssharmilareddy@gmail.com  Ph No :9704333971

ANDHRA PRADESH CONGRESS COMMITTEE
ANDHRA RATNA BHAVAN, VIJAYAWADA - 520 002.

YS.SHARMILA REDDY
PRESIDENT

10-11-2024

To strengthen the Congress party from the grassroots in Andhra Pradesh, and to rebuild an everlasting relation with the people in the State, the following individuals are selected as Coordinators for their respective Assembly Constituencies.

| S. No | Asmbly No. | Asembly Constituency | Name of the Assembly Coordinator |
|---|---|---|---|
| 1 | 16 | Gajapathinagaram | Chitrada Durga Prasad |
| 2 | 18 | Vizianagaram | Yedla Paidi Raju |
| 3 | 46 | P.Gannavaram | Kondeti Chittibabu |
| 4 | 50 | Rajahmundry City | T.K.Visweswara Reddy |
| 5 | 52 | Jaggampeta | V.V.Ganeswararao Maroti |
| 6 | 89 | Vemuru | Buraga Subbarao |
| 7 | 92 | Bapatla | Ganta Anji Babu |
| 8 | 96 | Chilakaluripeta | M.Radha Krishna |
| 9 | 97 | Narasaraopeta | G.Alexander Sudhakar |
| 10 | 98 | Sattenapalli | Chukka Chandrapal |
| 11 | 105 | Addanki | Kishore Babu Adusumalli |
| 12 | 106 | Chirala | Amanchi Krishna Mohan |
| 13 | 112 | Giddaluru | Pagadala Pedda Ranga Swamy |
| 14 | 113 | Kanigiri | Devarapalli Subba Reddy |
| 15 | 120 | Guduru | Parimala Venkateswarlu |
| 16 | 121 | Sullurupeta | Venkata Chalapathi |
| 17 | 124 | Badvel | Smt. N.D.V.Jyothi |
| 18 | 125 | Rajampet | Poola Bhaskar |
| 19 | 127 | Kodur | Devi Gosala |
| 20 | 128 | Rayachoti | Gajula Bhaskar |
| 21 | 129 | Pulivendula | M.Dhruva Kumar Reddy |
| 22 | 131 | Jammalamadugu | Singam Siva Mohan Reddy |
| 23 | 132 | Proddatur | Sikilgiri Irfan Basha |
| 24 | 133 | Mydukur | Chapati Rama Sudhakar Reddy |
| 25 | 134 | Allagadda | B. Hussain basha |
| 26 | 135 | Srisailam | Ismail |
| 27 | 136 | Nandikotkur | Tene Nagaraju |
| 28 | 137 | Kurnool | Shaik Jilani Basha |
| 29 | 138 | Panyam | Jengiti Lakshmi Narasimha Yadav |
| 30 | 140 | Banaganapalli | Gutam pullaiah |
| 31 | 141 | Dhone | Garlapati maddiletti swamy |
| 32 | 143 | Kodumur | Parigela Murali Krishna |
| 33 | 144 | Yemmiganur | Marumulla Khasim Vali |
| 34 | 145 | Mantralayam | P.S. Murli Krishnaraju |
| 35 | 146 | Adoni | Golla Ramesh Yadav |
| 36 | 147 | Alur | Chippagiri Lakshmi Narayana |
| 37 | 149 | Uravakonda | Y.Madhusudhan Reddy |
| 38 | 150 | Guntakal | Kavali Prabhakar |
| 39 | 152 | Singanamala | Dr.Sake Sailajanath |
| 40 | 153 | Ananthapuram | Shali Dada Gandhi |
| 41 | 162 | Thamballapalle | M N Chandra Sekhar Reddy |
| 42 | 165 | Punganur | G.Murali Mohan Yadav |
| 43 | 167 | Tirupathi | Rambhupal Reddy |
| 44 | 168 | Srikalahasti | Talapa Damodar Reddy |
| 45 | 169 | Satyavedu | Bala Guravam Babu |
| 46 | 171 | Gangadhara Nellore | Deyyala Ramesh Babu |
| 47 | 172 | Chittoor | G.Tikaram |
| 48 | 173 | Puthalapattu | M.S.Babu |
| 49 | 174 | Palamaneru | B.Siva Sankar |
| 50 | 175 | Kuppam | A Govindharajulu |

### మరో 50 నియోజకవర్గాలకు
## కాంగ్రెస్ సమన్వయకర్తల నియామకం

**అమరావతి -సూర్య వాస్తవం:** కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో భాగంగా రెండవ విడతలో 50 నియోజకవర్గాలకు సమన్వయకర్తలను ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల నియమించారు. ఈ మేరకు ఆదివారం ఆదేశాలు జారీ చేశారు. తొలి విడతలో ఈ నెల 2న 62 నియోజక వర్గాలకు సమన్వయకర్తలను నియమిస్తూ ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. తాజా నియామకాలతో ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా 112 నియోజకవర్గాలకు సమన్వయకర్తలు నియమించినట్లయ్యింది. మిగిలిన నియోజకవర్గాలకు మరో విడతలో సమన్వ యకర్తలను నియమించనున్నట్లు షర్మిల తెలిపారు.

## నేడు 'మీకోసం' ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**తిరుపతి-సూర్య వాస్తవం:** నవంబర్ 11 వతేది సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు నిర్వహించనున్నట్లు, ప్రజలు తమ స్థానిక సమస్యలపై అర్జీలు అందించవచ్చుని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపర్చాలని కమిషనర్ తెలిపారు.



### శ్రీ కపిలేశ్వరాలయంలో
# ఘనంగా చండీయాగం ప్రారంభం
### ఆలయంలో విశేష పూజలు, హోమ మహోత్సవాలు





తిరుపతి -సూర్య వాస్తవం

శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో శ్రీ కామాక్షి అమ్మవారి హోమం (చండీయాగం) ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. కార్తీకమాసాన్ని పురస్కరిం చుకుని ఆలయంలో విశేషపూజ, హోమ మహోత్సవాలు నిర్వహిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా తొమ్మిది రోజుల పాటు చండీయాగం వైభవంగా జరుగనుంది. ఇందులో భాగంగా యాగశాలలో ఉదయం పూజ, నిత్య హోమం, చండీహోమం, లఘు పూర్ణాహుతి, నివేదన, హారతి నిర్వ హించారు. సాయంత్రం హోమం, చండీ పారాయణం, సహస్రనామార్చన, విశేష దీపారాధన నిర్వహిస్తారు. కాగా, గృహస్తులు రూ.500/- టికెట్‌తో ఒక రోజు హోమంలో పాల్గొనవచ్చు. గృహ స్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ దేవేంద్రబాబు, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు, పాల్గొన్నారు.

## కుప్పం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్‌గా ఆవుల గోపి



**శాంతిపురం - సూర్య వాస్తవం:** ఏఐసీసీ ఆదేశాల మేరకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి రాష్ట్రంలోని నియోజకవర్గాల కోఆర్డినేటర్లను నియమిస్తూ ఆదివారం ఉత్తర్వులను జారీ చేశారు. అందులో భాగంగా కుప్పం నియోజకవర్గ కోఆర్డినేటర్ గా కాంగ్రెస్ పార్టీ కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన ఏ గోవిందరాజులు(ఆవుల గోపి )ని నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఆవుల గోపి మాట్లాడుతూ తనకు నియోజకవర్గ కోఆర్డినేటర్ గా పూర్తి భాధ్యతలు అందజేసిన ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిలారేడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని మమ్ము చేయక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తానని తెలిపారు.

# 13న శ్రీవారి ఆలయంలో... కైశికద్వాదశి ఆస్థానం

**తిరుమల అర్బన్- సూర్య వాస్తవం:**

ఈనెల 13వ తేదీన కైశిక ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీవారి ఆలయంలో సాలకట్ల కైశిక ద్వాదశి ఆస్థానాన్ని టిటిడి ఘనంగా నిర్వహిం చనుంది. వేంకటతురైవార్, స్నపన బేరంగా పిలిచే ఉగ్ర శ్రీనివాస మూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా ఒక్క కైశిక ద్వాదశి రోజు మాత్రమే సూర్యోదయానికి ముందు మాడవీధులలో ఊరేగిస్తారు. చారిత్రక వివరాలలోనికి వెళితే కైశిక ద్వాదశిని ప్రబోధనోత్సవం అని, ఉత్థాన ద్వాదశి అని కూడా వ్యవహరిస్తారు. వివిధ గ్రంథాల్లో పేర్కొన్న విధంగా స్థితికారుడైన శ్రీమహావిష్ణువును మేల్కొల్పే పర్వదినాన్ని కైశికద్వాదశిగా వ్యవ హరిస్తారు. శ్రీమహావిష్ణువు ఆషాఢశుక్ల ఏకాదశినాడు గాఢ నిద్రలోకి వెళ్లారు. కైశికద్వాదశినాడు ఆయనను మేల్కొల్పు చేయడం రివాజు. సాక్షాత్తు శ్రీ మహా విష్ణువు స్వరూపంగా భావించే కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైవున్న శ్రీవారి ఆలయంలో కైశికద్వాదశి మహోత్సవాన్ని ప్రతిఏటా టిటిడి ఘనంగా నిర్వహిస్తుంది.

**ప్రాశస్త్యం..**

పురాణాల ప్రకారం శ్రీవైష్ణవ క్షేత్రాల్లో నిర్వహించే ముఖ్యమైన పర్వదినాల్లో కైశికద్వాదశి ఒకటి. శ్రీ వరాహ స్వామి కైశికపురాణంలోని 82 శ్లోకాలతో శ్రీ భూదేవికి కథగా చెప్పిన రోజును కైశిక ఏకాదశిగా పిలుస్తారు. ఈ కథ ఆధారంగా కైశిక ద్వాదశి ప్రత్యేకతను సంతరించుకుంది.

**నంబదువాన్ కథ**

కైశికద్వాదశి పురాణ నేపథ్యం విశేష ఘట్టాలతో కూడుకున్నది. శ్రీనంబదువాన్ (సత్యమూర్తి) అనే భక్తుడు స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదిం చడానికి వెలుతుండగా మార్గమధ్యంలో ఒక బ్రహ్మరాక్షసుడు తారసపడి తినేస్తా నన్నాడు. అందుకు నంబదువాన్ సమా ధానంగా తాను ప్రస్తుతం శ్రీవారికి సంకీర్తనార్చన చేయడానికి వెళుతున్నానని తప్పక తిరిగివచ్చి ఆ బ్రహ్మరాక్షసుని క్షుద్బాధను తీరుస్తానని ప్రమాణం చేశాడు. అన్న ప్రకారం స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించి బ్రహ్మరాక్షసుని చెంతకు వచ్చాడు. భక్త నంబదువాన్ భక్తికి, సత్యనిరతికి ముగ్ధుడై స్వామివారు మోక్షం ప్రసాదించారు. ఈ విధంగా ఉత్థాన ద్వాదశికి కైశికద్వాదశి అనే నామకరణం కలిగింది.

**సూర్యదయానికి ముందే ఎందుకు?**

14వ శతాబ్దంలో ఉగ్రశ్రీనివాసమూర్తి ఊరేగింపు జరుగుతూ ఉండగా సూర్య కిరణాలు స్వామివారి విగ్రహం మీద పడగానే భాగీ అగ్ని ప్రమాదం జరిగింది. అప్పటి నుండి సూర్యోదయానికి ముందే ఊరేగింపు నిర్వహిస్తున్నారు.

**ఆస్థానం**

ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా సూర్యోదయానికి ముందే తెల్లవారుఝామున ఆలయ అర్చకులు తిరుమాడ వీధులలో ఊరేగిస్తారు. అనంతరం ఆలయం లోపల ఉదయం 6 నుండి ఉదయం 7.30 గంటల వరకు కైశిక ద్వాదశి ఆస్థానాన్ని పురాణ పారాయణం ద్వారా ఘనంగా నిర్వహిస్తారు. దీనితో సాలకట్ల కైశికద్వాదశి ఉత్సవం పూర్తవుతుంది.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

## సంపాదకీయం

# పెళ్లిళ్లు.. ఆలస్యమే ప్రధాన సమస్య

నిరుద్యోగం.. పడిపోతున్న రూపాయి.. ధరల పెరుగుదల.. ప్రమాదకరంగా ఆర్థిక పరిస్థితి.. అసలు ఇవేవీ సమస్యలు కావు. యువకులకు సరైన సమయంలో పెళ్లి కాకపోవడమే ఇప్పుడు అసలైన సమస్య. పెళ్లి కాని ప్రసాద్ లు పెరిగిపోతున్నారు.. ఇది ఇండియాలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఉంది. ఇందుకు తగ్గట్టుగానే ప్రతి దేశంలో జనాభా తగ్గుదల కనిపిస్తుంది. ముఖ్యంగా జపాన్ లో అయితే పెళ్లి, పిల్లలు, సంసారం అనే వాటికి దూరం అయ్యారు విలాసవంతమైన జీవితాన్ని కోరుకుంటున్నారు. పెద్ద ఫ్లాటూ కారూ అంటూ ఆదాయానికి మించి ఖర్చు చేసి చివరికి పరిస్థితి చేయి దాటిపోయాక ఒత్తిడికి లోనవుతుంటారు. ఆ ప్రభావమంతా భాగస్వామి మీద పడుతుంది. గొడవలు మొదలవుతాయి. చివరికి- నీవల్లే అంటే కాదు నీవల్లే అని ఆరోపించుకుంటూ సమస్యను తెగేదాకా లాగుతున్నారు. ఇద్దరూ ఉద్యోగం చేస్తుంటే ఇంటికి రాగానే అతడు టీవీ దగ్గర కూర్చుంటాడు. వచ్చీ రావడంతోనే మళ్లీ వంటింట్లోకి వెళ్లి పనిచేయడానికి ఆమె చికాకుపడుతుంది. మాటామాటా పెరుగుతుంది. మనసు విరిగిపోతుంది. బంధం పట్ల అసంతృప్తి పేరుకుపోతుంది. చాలాసార్లు తల్లిదండ్రుల జోక్యమూ పెద్ద సమస్యగా మారుతోంది. ఇద్దరికీ ఉద్యోగం ముఖ్యం. కెరీర్‌లో పైకెదగాలని ఆశపడుతూ ఆ క్రమంలో అనుబంధానికి ప్రాధాన్యమివ్వడం లేదు. చిన్న చిన్న అభిప్రాయభేదాలొచ్చినప్పుడు కూర్చుని మనసు విప్పి మాట్లాడుకునే పరిస్థితి ఉండటం లేదు. ఇప్పటి యువతరం అలవాట్లూ కొంతవరకు కుటుంబజీవనాన్ని ఇబ్బందిపెడుతున్నాయి. ఆలస్యంగా పడుకోవడం, ఆలస్యంగా లేవడం, పబ్బులూ క్లబ్బులూ, సిగరెట్టూ మద్యంలాంటివీ... గొడవలకు దారితీసి చినికి చినికి గాలివానని చేస్తున్నాయి. సంబంధాలు చూసుకునేటప్పుడు చదువూ హోదా అందచందాలు లాంటివి చూస్తున్నారు కానీ కంపాటిబిలిటీ గురించి ఆలోచించడం లేదు. యువత కూడా భాగస్వామిని ఎంచుకునేటప్పుడు ఆశయాలకు ప్రాధాన్యమివ్వాలో అభిరుచులకు ప్రాధాన్యమివ్వాలో తెలుసుకోలేకపోతున్నారు. లైంగిక సమస్యలూ ఈమధ్య విడాకులకు కారణమవుతున్నాయి. సమస్యని దాచి పెళ్లి చేసుకోవడంవల్ల తర్వాత అది విడాకులకు దారితీస్తోంది. ముఖ్యంగా జపాన్ దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లోని అబ్బాయిలను పెళ్లి చేసుకునేందుకు కొత్త స్కీం తీసుకొచ్చింది అక్కడి ప్రభుత్వం. ఈ స్కీం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. జపాన్ దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లోని అబ్బాయిలను.. అమ్మాయిలు పెళ్లి చేసుకుంటే మన భారత కరెన్సీలో మూడున్నర లక్షల రూపాయలు ఇవ్వనున్నారు. జపాన్ దేశం కరెన్సీలో 6 లక్షల యెన్ లు.. ఈ డబ్బులు అమ్మాయిల బ్యాంక్ అకౌంట్ లో వేస్తారు. ఈ స్కీం తీసుకురావటానికి కారణం లేకపోలేదు. జపాన్ లో గ్రామీణ ప్రాంతాల్లో జనాభా సంఖ్య భారీ స్థాయిలో తగ్గిపోతుంది. అందరూ పట్టణాలు, నగరాలకు వలస వెళుతున్నారు. దీన్ని అరికట్టి.. గ్రామీణ ప్రాంతాల్లో జనాభా సంఖ్య పెంచటమే ఈ పథకం ఉద్దేశం. జపాన్ దేశంలోని ఏ ప్రాంతం అమ్మాయి అయినా సరే.. గ్రామీణ ప్రాంతంలోని అబ్బాయిని మ్యారేజ్ చేసుకుని.. అక్కడే నివాసం ఉండాలి. అక్కడే పిల్లలను కనాలి అన్నమాట. దేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య" ఇవీ మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో శరద్ పవర్ పార్టీకి చెందిన అభ్యర్థి రాజే సాహెబ్ దేశ్ ముఖ్ చేసిన వ్యాఖ్యలు. సహజంగా ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ప్రజలకు వరాలు ఇస్తుంటాయి. అరచేతిలో స్వర్గాన్ని చూపిస్తుంటాయి.

సంక్షేమ మంత్రాన్ని పటిస్తుంటాయి. ఉచితాల తాయిలాలను వేస్తుంటాయి. కానీ, ఇదంతా రొటీన్ అయిపోయింది. ఇలాంటి సమయంలో మన దేశం ఎదుర్కొంటున్న అసలైన సమస్యను శరద్ పవర్ పార్టీకి చెందిన అభ్యర్థి రాజే సాహెబ్ దేశ్ ముఖ్ తెరపైకి తెచ్చారు. ఎన్నికల ప్రచారంలో ప్రత్యర్థి పార్టీల మీద విమర్శలు చేయకుండా.. అసలైన సమస్యను ప్రస్తావించారు. “వయసు వచ్చిన యువకులకు పెళ్లి చేస్తానని.. జీవన ఉపాధిని కూడా కల్పిస్తానని” ఆయన ఎన్నికల ప్రచారంలో చెప్పడం దేశవ్యాప్తంగా చర్చకు కారణమవుతోంది. నిజానికి దేశంలో నిరుద్యోగం ఎక్కువగా ఉంది. ఆర్థిక అంతరం పెరిగిపోయింది. ఇంకా చెప్పాలంటే అనేక సమస్యలు ఉన్నాయి. కానీ వాటన్నింటికీ మించి ఈడు వచ్చిన యువకులకు పెళ్లిళ్లు కాకపోవడం అనేది అతిపెద్ద సమస్యగా మారింది. కేవలం దక్షిణాది రాష్ట్రాలలోనే ఈ సమస్య లేదు. ఉత్తరాది, ఈశాన్య రాష్ట్రాల్లో కూడా ఈ సమస్య ఉంది. కేవలం ఆదివాసి, ఆదిమ జాతులలోనే ఈ సమస్య లేదు..ఇటీవల ఓ సంస్థ నిర్వహించిన సర్వే ప్రకారం గత 10 ఏళ్లలో పెళ్లికాని యువకుల సంఖ్య దేశంలో పెరుగుతున్నట్టు తెలుస్తోంది. ఒకప్పటిలాగా అమ్మాయిలు పెద్దల మాట విని.. వారు సూచించిన అబ్బాయిని చేసుకునే పరిస్థితి లేదని తెలుస్తోంది. “ఉద్యోగం, కెరియర్, ఆర్థిక స్థిరత్వం, దురలవాట్లు లేనివారిని అమ్మాయిలు కోరుకుంటున్నారు. అన్ని విషయాలలోనూ ఒక స్పష్టతతో వ్యవహరిస్తున్నారు.

ఒకవేళ కట్టుకున్నవాడు పెత్తనం చేసినట్టు కనిపిస్తే.. మొహమాటం లేకుండా దాంపత్యానికి వీడ్కోలు పలుకుతున్నారు. అందువల్లే చాలామందికి పెళ్లిళ్లు కావడం లేదు. ఫలితంగా చాలామంది యువకులు ఒంటికాయ శొంఠి కొమ్ము జీవితానికి అలవాటు పడుతున్నారని” ఆ సంస్థ తన సర్వేలో ప్రకటించింది. భ్రూణ హత్యలు పెరిగిపోవడం.. ఆడపిల్లలను ఎక్కువగా కనకపోవడం.. చాలా రాష్ట్రాలలో లింగ సమానత్వం లేకపోవడం కూడా ఈ సమస్యకు ప్రధాన కారణమని తెలుస్తోంది. ఈ పథకంపై ప్రతిపక్షాలకు విమర్శలకు దిగాయి. మహిళల స్వేచ్ఛకు. సమానత్వానికి ఇది భంగం అంటూ నిరసనలకు దిగారు. ఇక అమ్మాయిలు అయితే రచ్చ రచ్చ చేశారు. మేం అంత తక్కువగా కనిపిస్తున్నామా.. మాకు స్వేచ్ఛ లేదా.. మాకు సొంత ఆలోచన లేదా.. మమ్మల్ని బానిసలుగా చూస్తున్నారా ఆందోళనలకు దిగారు.

ప్రభుత్వం ఏదో అనుకుంటో.. అది మరోలా మారిపోయింది. మేం ఎవర్ని పెళ్లి చేసుకోవాలో కూడా ప్రభుత్వమే డిసైడ్ చేస్తుందా అంటూ జపాన్ అమ్మాయి గరం గరం అయ్యారు. దీంతో ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దు చేసింది. ఇదేదో జపాన్ దేశానికే పరిమితం అయిన సమస్యగా చూడాల్సిన అవసరం లేదు.. ఇది భారతదేశంలోనూ ఉన్నదే. రైతు అంటే పిల్లను ఇచ్చే వారు రోజురోజుకు తగ్గిపోతున్నారు. చిన్న ఉద్యోగం అయినా అది టౌన్ లో ఉండాలి.. అబ్బాయి అక్కడే ఉండాలి అనే ఆలోచన బలంగా ఉంది అమ్మాయిల్లో.. ఇది ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లోని రైతు బిడ్డలు ఎదుర్కొంటున్న సమస్య.మొత్తంగా చూస్తే శరద్ పవర్ పార్టీకి చెందిన అభ్యర్థి రాజే సాహెబ్ దేశ్ ముఖ్ రేకెత్తించిన విషయం మామూలుది కాదు. అదేదో ఎన్నికల ప్రచారానికి సంబంధించిన స్టంట్ కూడా కాదు. ఈడొచ్చిన యువకులకు పెళ్లిళ్లు సరిగా కాకపోతే అది అంతిమంగా జనాభా పెరుగుదలపై పడుతుంది. జనాభా పెరుగుదల తిరోగమనం దిశగా సాగితే ఆ ప్రభావం దేశ భద్రతపై, ఆర్థిక పరిస్థితి పై పడుతుంది.

# సచివాలయాల భవిష్యత్తుపై నీలినీడలు

విజయవాడ-సూర్య వాస్తవం



ఆంధ్రప్రదేశ్‌లో ఐదేళ్ల క్రితం వైసీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గ్రామ, వార్డు సచివాలయాల భవిష్యత్తుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. సచివాలయ వ్యవస్థ ప్రక్షాళనకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కసరత్తు చేస్తోంది. గత మూడు నాలుగు నెలలుగా సచివాలయ ఉద్యోగులకు ఎలాంటి విధులు లేకపోవడంతో వాటిని ప్రక్షాళన చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కేవలం పెన్షన్ల పంపిణీ మాత్రమే సచివాలయ సిబ్బంది చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అక్టోబర్ 2 నుంచి గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 15వేలకు పైగా గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేశారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో రాష్ట్ర వ్యాప్తంగా లక్షా 30వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఒక్కో సచివాలయంలో ఎనిమిది నుంచి పది మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. వైసీపీ హయంలో ప్రత్యక్ష నగదు బదిలీ పథకాలతో పాటు సంక్షేమ పథకాల అమలులో గ్రామ, వార్డు సచివాలయాలు కీలక పాత్ర పోషించాయి. ప్రతి సచివాలయం పరిధిలో సగటున 1500-2వేల కుటుంబాలు లేదా గరిష్టంగా 4-5 వేల జనాభాను విభజించి కేటాయించారు. ప్రతి సచివాలయం పరిధిలో ప్రతి యాభై ఇళ్లకు ఓ వాలంటీర్‌ను నియమించారు. ఏపీపీఎస్సీ నియామకం ద్వారా లక్షా 30వేల మంది శాశ్వత ఉద్యోగులను సచివాలయాల్లో విధుల కోసం నియమించారు. వైసీపీ హయంలో ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు నేరుగా వాలంటీర్ల ద్వారా సచివాలయాల పర్యవేక్షణలో అందించేవారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాలంటీర్ల సేవలను నిలిపివేశారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో వాలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా ఉంచడంతో దాదాపు లక్షమంది స్వచ్ఛంధంగా, రాజకీయ కారణాలతో రాజీనామాలు చేశారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అంతకు ముందు అమలు చేసిన దాదాపు 23 సంక్షేమ పథకాలు నిలిపివేయడంతో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగలకు చేయడానికి పనేమి లేకుండా పోయింది.

2019లో గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థకు రూపకల్పన చేసినపుడు ఉద్యోగులకు సంబంధించిన సర్వీస్ నిబంధనలు, పదోన్నతులు, విధుల కేటాయింపు వంటి అంశాలపై స్పష్టత లేకుండానే నియామకాలు పూర్తి చేశారు.

గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసిన తర్వాత వారు ఏ శాఖ పరిధిలోకి వస్తారనే దానిపై ఇప్పటికీ స్పష్టత లేదు. ప్రత్యేకంగా ఓ శాఖను ఏర్పాటు చేసినా విధుల నిర్వహణకు, మాతృ విభాగానికి ఎలాంటి సంబంధం లేదు. ఉద్యోగుల నియామకం, వారి ప్రొబేషన్ పీరియడ్ కాలం పూర్తైన పది నెలలకు కానీ సర్వీస్ క్రమబద్దీకరించలేదు. ఉద్యోగ నియామకాలు రెండు విడతల్లో జరిగినా మొదట చేరిన వారు సీనియారిటీ కోల్పోయారు.

గత నాలుగు నెలలుగా గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు చేయడానికి ఎలాంటి విధులు లేవు. రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయ ఉద్యోగులు తమకు ఏదైనా బాధ్యతలు అప్పగిస్తారేమోనని ఎదురు చూస్తున్నారు.

గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిని పంచాయితీల్లో కానీ పట్టణాల్లో మునిసిపాలిటీ, లైన్ డిపార్ట్‌మెంట్లలో అనుసంధానించాలనే ప్రతిపాదన ఉంది. సచివాలయాలను ప్రస్తుతం ఉన్న విధానంలోనే కొనసాగించడంపై రాజకీయంగా భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. పంచాయితీల అధికారాలను హరించేలా ఉన్న సచివాలయాలను పంచాయితీల్లో విలీనం చేయాలని ఏపీ పంచాయితీరాజ్ ఛాంబర్ మొదటి నుంచి డిమాండ్ చేస్తోంది.

పట్టణ ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్లు, నాయకుల చేతుల్లో సచివాలయాలు చిక్కుకుని పౌర సేవల్ని అందించడంలో రాజకీయ ప్రమేయం ఎక్కువైందనే విమర్శల్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తోంది.

సచివాలయాల ద్వారా పాలనలో, పౌర సేవల్లో ప్రత్యేకంగా ఎలాంటి మార్పులు జరిగాయి, ప్రజలకు మేలు జరిగిందా, నష్టం జరిగిందా అనే దానిపై క్షుణ్ణంగా అధ్యయనం జరుగుతోంది. జవాబుదారీతనంతో కూడిన పౌర సేవల్ని అందించడంలో సచివాలయ వ్యవస్థ విఫలమైందనే అభిప్రాయం ప్రజా ప్రతినిధుల్లో ఉంది. సచివాలయ వ్యవస్థ ద్వారా కేవలం పెన్షన్ల పంపిణీ, సంక్షేమ పథకాలను వాలంటీర్లతో అందించే పని మాత్రమే జరిగేది.

సచివాలయ సిబ్బందికి గౌరవ ప్రదమైన ప్రభుత్వ ఉద్యోగి గుర్తింపును కోరుతున్నారు. గతంలో వాలంటీర్లు చేసిన పనుల్ని ఉద్యోగులతో చేయించడంపై అసంతృప్తి వ్యక్తం అవుతున్నా సచివాలయ ఉద్యోగుల సేవల్ని వినియోగించుకోవడం, ఖాళీలను సచివాలయ సిబ్బందితో భర్తీ చేయడంపై కూడా కసరత్తు జరుగుతోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ప్రస్తుతం ఉన్న స్వరూపంలో సచివాలయ వ్యవస్థ కొనసాగకపోవచ్చు. వాటి స్వరూపం, విధుల కేటాయింపు, బాధ్యతలు, జవాబుదారీతనం విషయంలో మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# సర్కార్ దగ్గరకు సరస్వతి పంచాయితీ

గుంటూరు-సూర్య వాస్తవం



ఏపీ పాలిటిక్స్‌లో జనసేన మొదటి నుంచి వైసీపీనే టార్గెట్ చేస్తుంది. జగన్‌ను గద్దె దించడమే లక్ష్యమని కూటమి ఏర్పడానికి ముందే పవన్ ప్రకటించారు. అయితే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతీకార రాజకీయాలకు తావు లేదని పవన్ వెల్లడించారు. అలా నాలుగైదు నెలలు పవన్ మౌనంగానే ఉన్నారు. నిజానికి అధికారంలోకి వచ్చిన మొదట్లోనే వైసీపీ మీద పవన్ ఎటాక్ స్టార్ట్ చేస్తారు అని అంతా అనుకున్నారు. అయితే పవన్ ఆ దిశగా దూకుడు ప్రదర్శించలేదుసరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ కోసం భూములిచ్చి రోడ్డునపడ్డామని రైతుల గగ్గోలు పెడుతున్నారు. 15 ఏళ్ల కిందట తమ నుంచి కొనుగోలు చేసిన భూముల్లో సిమెంటు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని చెప్పారని, అదేవిధంగా తమకు ఉపాధి కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారని సరస్వతి కోసం భూములు ఇచ్చిన రైతులు చెబుతున్నారు. కానీ, ఇప్పటి వరకు పరిశ్రమ ఏర్పాటు చేయకపోగా, తమకు ఉపాధి కూడా కల్పించలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తమ భూములు తమకు ఇచ్చేయాలని వారు పట్టుబడుతున్నారు. ఆ క్రమంలో తాజాగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆ భూములను సందర్శించి భారీ స్కాం జరిగిందని ప్రకటించడం సంచనలంగా మారిందిసరస్వతి పవర్ ఇండస్ట్రియల్ ప్రైవేట్ లిమిటెడ్.. ఈ పేరు ఇంతకుముందు ఎవరికీ పెద్దగా తెలియదు. కానీ ఇప్పుడు ఏపీ రాజకీయాలు ఈ పేరు చుట్టూనే తిరుగుతున్నాయి. ఏపీ రాజకీయాల్లో ఈ సంస్థ షేర్లు, భూములు, పలు అంశాలపై చర్చ జరుగుతోంది. ఈ సంస్థకు చెందిన భూములపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోకస్ పెట్టారు. దీంతో సరస్వతి సంస్థ భూముల వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. కొన్ని రోజులుగా సరస్వతి పవర్ సంస్థకు చెందిన 1515 ఎకరాల భూముల్లో ప్రకృతి సంపద, వాగులు, వంకలు, కొండ భూములు ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది. ఈ విషయం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి వెళ్లడంతో ఇప్పుడు సరస్వతి భూములపై ఫోకస్ పెట్టారు. సరస్వతి పవర్ భూముల్లో అటవీ భూములు ఏమేరకు ఉన్నాయి? జల వనరులు ఉన్నాయా? ఉంటే పర్యావరణ అనుమతులు ఏ విధంగా పొందారు అనే దానిపై ఉప ముఖ్యమంత్రి పవన్ ఆరా తీస్తున్నారు. పల్నాడు జిల్లా దాచేపల్లి, మాచవరం మండలాల్లో సరస్వతి పవర్ సంస్థకు చెందిన భూముల్లో అటవీ భూములు ఉన్నాయని ప్రచారం జరగడంతో.. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్.. ఆ భూములపై నివేదిక ఇవ్వాలని అటవీశాఖ అధికారులను, పల్నాడు జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. ఆ సంస్థకు చెందిన ల్యాండ్స్ లో ప్రభుత్వ భూములు, జల వనరులు ఏ మేరకు ఉన్నాయో తెలియజేయాలని.. అలాగే అటవీ భూములు ఏ మేరకు ఉన్నాయో సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని అధికారులకు స్పష్టం చేశారు. సరస్వతి భూముల్లో వాగులు, వంకలు, కొండలు ఉన్నాయని తేలడంతో .. ఆ సంస్థకు పర్యావరణ అనుమతులను ఏ విధంగా పొందారో తెలుసుకోవాలని పీసీబీకి ఉప ముఖ్యమంత్రి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ఆ క్రమంలో తాజాగా మాచవరం మండలం వేమవరం గ్రామంలో సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్టు భూములను పవన్ కళ్యాణ్ సందర్శించారు. భూముల సేకరణపై సమగ్ర విచారణకు ఆదేశించారు. ఈ భూసేకరణపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశిస్తున్నామని, ఈ అంశాన్ని కేబినెట్‌లో లేవనెత్తుతామని పవన్ కళ్యాణ్ పర్యటన అనంతరం ప్రకటించారుఆ క్రమంలో జగన్ ఇంటి ఆస్తుల పంచాయతీ రచ్చకెక్కింది. ఈ నేపథ్యంలో అందరి దృష్టి సరస్వతి పవర్ ప్రాజెక్ట్ మీద పడింది. పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని చెప్పి రైతుల నుంచి కారు చౌకగా భూములు తీసుకున్నారని ఆరోపణలు రావడంతో ఉప ముఖ్యమంత్రి అక్కడికి వెళ్ళడం రాజకీయంగా సంచలనం రేపింది. జగన్ సీఎం అయ్యాక 30 ఏళ్ల లీజుని 50 ఏళ్లకు పొడిగించుకున్నారని, ఆ భూములలో అటవీ భూములు ఉన్నాయని పవన్ కీలక వ్యాఖ్యలు చేశారు. సిమెంట్ ఫ్యాక్టరీ అంటే భూములివ్వరని పవర్ ప్రాజెక్ట్ పేరుతో భూములు బలవంతంగా తీసుకున్నారని, చెప్పిన ప్రకారం పరిశ్రమ ఏర్పాటు ఏర్పాటు చేయకపోవడంతో ఆ భూములు ఎందుకు వెనక్కి తీసుకోకూడదని ప్రశ్నించారుమొత్తం మీద చూస్తే పవన్ తనదైన స్టైల్లో జగన్‌ని కార్నర్ చేస్తున్నట్లే కనిపిస్తున్నారు. అది అన్నా చెల్లెళ్ల ఆస్తి కాదని రైతులు పరిశ్రమల కోసం ఇచ్చిన భూమి అని ఆయన చెప్పడం బట్టి చూస్తుంటే ఈ భూముల విషయంలో కూటమి ప్రభుత్వం, ప్రత్యేకించి పవన్ కళ్యాణ్ సీరియస్ గా ఉన్నారని అర్థం అవుతోంది. ఈ ఎపిసోడ్‌తో జగన్ కుటుంబ వివాదాలను బజారున వేసుకుని కూటమి సర్కారుకి అస్త్రం అందించారన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. మరి సరస్వతి భూముల విషయంలో కూటమి ప్రభుత్వం ఏ డెసిషన్ తీసుకుంటుందో చూడాలి.

## ఘనంగా కార్తీక వన భోజనం





**గుంతకల్లు-సూర్య వాస్తవం:** కలిసి ఉంటే కలదు బలమని, కలిసి ఉంటే ఎన్నో సమస్యలను పోరాడవచ్చు అని గుంతకల్ బలిజ వంశీయులు పేర్కొన్నారు. గుంతకల్ మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న శ్రీ వివేకానంద పార్కులో బలిజ వంశీయుల కార్తీక వనభోజనా కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాయల్ రంగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి టిడిపి నాయకులు హాజరయ్యారు. గుంతకల్ నియోజకవర్గం లోని పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున బలిజ కులస్తులు అధికారులు వ్యాపారవేత్తలు ఉద్యోగస్తులు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ముందుగా చిన్నారుల నృత్యాలు పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. బలిజ కులస్తుల పెద్దలు మాట్లాడుతూ బలిజ వంశీయులు అంటే పేరుగాంచిన వారిని అందరూ కలిసికట్టుగా ఉంటేనే సమస్యలు అధిగమించవచ్చని అన్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఒక కొల్లము అంటే ఒక కుటుంబం అన్ని అందరు కలిసి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా మంచిదని ఇలాంటి వాటికి పిలవడం చాలా సంతోషమని అన్నారు.

బలిజ వంశీయులు రాజకీయాల్లోనూ ముందున్నారని అలాగే యువత కూడా వారిని ఆదర్శంగా తీసుకొని ఎదగాలని పేర్కొన్నారు. అనంతరం అందరూ కలిసి భోజనాలు చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో జనసేన పార్టీ వాసగిరి మణికంఠ, బండారు ఆనంద్, విశ్వనాథ్ నాకు సముద్రం శ్రీదేవి ఉమాదేవి వంకారు చిప్పగిరి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఉర్దూ సెమినార్‌లో పుస్తకాల ఆవిష్కరణ




**కడప - సూర్య వాస్తవం ప్రతినిధి:** అంజుమన్ తరఖి ఉర్దూ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ ఉర్దూ సెమినార్ లో చైర్మన్ సత్తార్ ఫైజి, కన్వీనర్ హిదాయతుల్లా లు ఉర్దూ భాషాభివృద్ధి కై నలబై తీర్మానాలు ప్రవేశపెట్టి వెల్లడించారు. కడప నగరంలో కోటిరెడ్డి మహిళా డిగ్రీ కళాశాలలో సెమినార్ ముగింపు సమావేశంలో చీఫ్ ప్యాటర్న్ అమీర్ బాబు మాట్లాడుతూ ఉర్దూ అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఉర్దూ ఉపాధ్యాయుల ఖాళీలను వెంటనే భర్తీ, ఉర్దూ డీఎస్సీ లో అభ్యర్థులు లేని చోట ఆ పోస్టులను డి రిజర్వ్ చేయాలనీ, ఉర్దూ ఇంటర్, డిగ్రీ, డైట్ కాలేజీలలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ, ఆంధ్రప్రదేశ్ అధికారిక లోగోలో ఉర్దూని చేర్చాలనీ, కొత్త జిల్లాలలో ఉర్దూ డిఐ మరియు ఉర్దూ ఏ ఎం ఓ పోస్టుల మంజూరు చేసి భర్తీ, డాక్టర్ అబ్దుల్ హఖ్ ఉర్దూ విశ్వవిద్యాలయంలోని అధ్యాపకుల పోస్టుల భర్తీ ఉర్దూ అభ్యర్థుల తో మాత్రమే చేయాలని, డా. అబ్దుల్ హక్ యూనివర్సిటీ భవనాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలనీ, యోగి వేమన ఉర్దూ డిపార్ట్మెంట్ రెగ్యులర్ చేసి అధ్యాపకుల పోస్టులు మంజూరు చేసి భర్తీ, స్పెషల్ ఉర్దూ డిఎస్సి, రాష్ట్రంలో ఉర్దూ పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు, రాష్ట్రంలోని అన్ని శాఖల ఆఫీసులు, బస్సుల నేమ్ బోర్డులు, గ్రామాలు, నగరాల పేర్లు ఉర్దూలో వ్రాయించాలనీ తీర్మానించారు. సెమినార్ చైర్మన్ సత్తార్ ఫైజి మాట్లాడుతూ ఉర్దూ అకాడమీ చైర్మన్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు ఉర్దూ చదవడం, వ్రాయడం తెలిసిన వారై ఉండాలనీ, అకాడమీ యొక్క నెలవారీ, రోజువారీ జర్నల్‌ను ప్రారంభించాలనీ, తగ్గించబడిన అన్ని అకాడమీ అవార్డుల మొత్తాన్ని పెంచాలనీ, ఉర్దూ అకాడమీ కవులు, రచయితల పుస్తకాలను బహుమతులతో ప్రదానం చేయాలనీ, రాష్ట్ర ఉర్దూ అకాడమీ కవులు, రచయితల పుస్తకాల ముద్రణ, ప్రచురణ కోసం పూర్తి ఆర్థిక సహాయం చేయాలని, సప్తగిరి ఛానల్‌లో ఉర్దూ వార్తలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రసారం, ఆల్ ఇండియా రేడియోలో ఉర్దూ కార్యక్రమాలు ప్రసారం, ఆంధ్ర ప్రదేశ్ మాసపత్రిక నీ ఉర్దూ భాషలో కూడా ముద్రించాలనీ, ఉర్దూ ప్రముఖ, సుప్రసిద్ధ కవుల వర్ధంతిలను ప్రభుత్వం నిర్వహించాలనీ, మదర్సాల లైబ్రరీలకు, పిల్లలకు పుస్తకాలు అందించాలని తీర్మానించారు. సెమినార్ కన్వీనర్ సయ్యద్ హిదాయతుల్లా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మాదిరిగా ప్రతి జిల్లా కలెక్టర్, ఆర్డీవో, మంత్రుల కార్యాలయాలలో ఉర్దూ అధికారుల నియామకం, ప్రభుత్వ ఉచిత పాఠ్యపుస్తకాలు ప్రతి పాఠశాలకు సమయానికి చేరవేయాలనీ, ఉర్దూ విద్యార్థుల కోసం నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు, ఉర్దూ ఉపాధ్యాయులకు ఉర్దూలో మాత్రమే శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలనీ, రెండవ అధికారిక భాషగా ఉర్దూ మనుగడ, రక్షణ కోసం స్వచ్ఛంద సంస్థలతో అనుబంధం, ఉర్దూ పత్రికల ఉర్దూ జర్నలిస్టులకు ఆర్థిక సహాయం, ఉర్దూ నాటక పోటీలు, వారికి నంది అవార్డులు, ఉర్దూ లైబ్రరీలు, కంప్యూటర్ సెంటర్లు పటిష్టం చేసి, కాలిగ్రఫీ ప్రారంభించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉర్దూ వనరుల కేంద్రాలు ఏర్పాటు, ఉర్దూ సంస్కృతి, సాహిత్య కార్యక్రమాలు, రాష్ట్ర స్థాయిలో అకాడమీ నుంచి బాలల పత్రికలు, ప్రతి పాఠశాలకి ఉర్దూ బాల సాహిత్య పుస్తకాలు, ఖాళీగా ఉన్న ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులలో ఉర్దూ వాలంటీర్లను నియమించాలని తీర్మానించారు.

అనంతరం డాక్టర్ రాహి ఫిదాయి రచించిన జౌఖే జునూబ్, డాక్టర్ సత్తార్ సాహిర్ రచించిన తహఖీక్ వ తనీ?ద్ , జాతీయ సెమినార్ సావనీర్ ఆఫ్కార్ ( 34 మంది సాహితీ విమర్శకుల వ్యాసాల పుస్తకం) ను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సలీం బాషా, డాక్టర్ ఖాసీం అలీ ఖాన్, డాక్టర్ దావూద్ మోహ్సీన్, డాక్టర్ అహ్మద్ ఫరీస్, డాక్టర్ ఖాజి హబీబ్, యునైటెడ్ ముస్లిం ఫోరం అధ్యక్షులు అష్రఫ్ అలీ ఖాన్, రూట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్, ప్రముఖ కవి మహమూద్ షాహిద్, ఉర్దూ విభాగ అధ్యక్షురాలు షాజియా బేగం, షఫీవుల్లా ఖాన్, డాక్టర్ నిసార్ అహమద్, డాక్టర్ ఇక్బాల్ ఖుస్రు, ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఇలియాస్ బాషా, కడప ఇస్లామిక్ సొసైటీ డైరెక్టర్ ఇస్హాక్ బాషా, అబ్దుల్ అజీజ్, అంజుమన్ తరఖి కౌన్సిల్ సభ్యులు నజీర్ అహ్మద్, సిరాజ్ బుఖారి, రహమతుల్లా, ఎం ఎ ఖదీర్ పర్వేజ్, మక్బూల్, యూనుస్, ముహమ్మద్ అయ్యుబ్, మహబూబ్ బాషా, ఇర్షాద్, రూట డైరీ వింగ్ చైర్మన్ హజి అబ్దుల్ హకీమ్, అఫ్జల్ బాషా పెద్ద సంఖ్యలో ఉర్దూ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే ప్రముఖ హొటల్ షాహి దర్బార్ మేనేజింగ్ డైరెక్టర్ కడప జిల్లా అంజుమన్ ఉర్దూ సభ్యులు ను చీఫ్ పాటర్న్ అమీర్ బాబు ప్రెసిడెంట్ సత్తార్ ఫైవ్ జి సన్మానం చేయడం జరిగింది, ఆ తర్వాత కడప జిల్లాకు చెందిన ప్రముఖ సీనియర్ జర్నలిస్టు, సత్తార్ హాది దర్గా పీఠాధిపతి చిప్గిరి సయ్యద్ మొహిద్దీన్ ఖాద్రీ సాహెబ్ ను కూడా శాలువా మెమొంటో తో సన్మానించడం జరిగింది.




## నిరుద్యోగులు

# భవిష్యత్తు బంగారుమయం చేసుకోవాలి

**- మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి**



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** ప్రతి ఒక్క నిరుద్యోగి అవకాశాలు అందుకొని భవిష్యత్తు బంగారు మయం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక గీతాంజలి హై స్కూల్ లో నాగార్జున ఐటిఐ కళాశాల ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు వచ్చే అవకాశం లేదన్నారు. ప్రొద్దుటూరు ప్రాంత నిరుద్యోగుల కోసం నాగార్జున ఐటిఐ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని అన్నారు. ముందుగా ప్రతి ఒక్కరూ వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో తమ జీవితాలను చక్కదిద్దుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా నాగార్జున ఐటిఐ ప్రిన్సిపాల్ సుబ్బారావు మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో ఐటీ, నాన్ ఐటి సుమారు 50 కంపెనీలు పాల్గొన్న అన్నారు సుమారు 350 మంది నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాల కోసం ఇంటర్వ్యూలకు హాజరయ్యారని అందులో ఐటి 150 మంది నాన్ ఐటి వందమంది ఉద్యోగాలకు ఎంపిక చేస్తామన్నారు మిగిలిన వారు తమ వయసు ఎక్కువగా ఉండటంతో ఉద్యోగం కల్పించలేకపోయామని తెలిపారు. ఈ మెగా జాబ్ మేళా లో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి కంపెనీ ప్రతినిధులకు నిరుద్యోగులకు ముఖ్య అతిథులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా నేత మల్లెల లక్ష్మీప్రసన్న రోటరీ క్లబ్ భారతి నాగార్జున ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బారావు గీతాంజలి హై స్కూల్ కరస్పాండెంట్ నిహారి రెడ్డి చైర్మన్ శివరాం రెడ్డి కంపెనీ ప్రతినిధులు మురళి శ్రీధర్ దామోదర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ సంపద పరిరక్షణకై

# అసువులు బాసిన అమరవీరులకు నివాళి



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** ప్రొద్దుటూరు అటవీ రేంజ్ అధికారి ఎం. హేమాంజలి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు సబ్ డివిజన్ కార్యాలయంలో ఆదివారం ప్రొద్దుటూరు ఫారెస్ట్ రేంజ్ సిబ్బంది సమక్షంలో అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అటవీ శాఖలో కొంతమంది ఉద్యోగులు అడవులను మరియు అటవీ సంపదను కాపాడే విధినిర్వహణలో అసువులు బాశారని, కావున అటవీ అమర వీరుల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నవంబరు నెల 10వ తేదిన జరుపుకొంటామని వివరించారు. అటవీసంపదను కాపాడుటంలో విధినిర్వహణలో ఉండగా అశువుబాసిన రాష్ట్ర అటవీసంబ్బందికి నివాళు లు అర్పించవలని బాధ్యత మన అందరిపై వుందన్నారు. 1991 వ సంత్సరం నవంబర్ 10న నందు శ్రీనివాస్ అనే ఐ.ఎఫ్.ఎస్ అధికారి కర్ణాటక రాష్ట్రములోని చామరాజనగర్ ప్రాంతమునందు విధులు నిర్వహించు చుండగా శ్రీగంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ చేతిలో అశువులు బాశారని, శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజమండ్రి ప్రాంతానికి చెందిన వారని, అప్పటినుండి అటవీ అమరవీరుల దినోత్సవమును జరుపుకుంటామని గుర్తు చేశారు. అలాగే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1982వ సంత్సరం నుండి 2018 వ సంవత్సరము వరకు 15 మంది అటవీసిబ్బంది అటవీరక్షణ విధినిర్వహణలో అశువులు బాసినారని, వారి కుటుంబాలకు అటవీశాఖ ద్వారా ప్రభుత్వము తగిన పరిహారము చెల్లించుటే కాకుండా వారి వారసులకు ఉద్యోగం కల్పించడం మరియు మన రాష్ట్ర అటవీసంపద మరియు వన్యప్రాణి సంరక్షణలో ఈ అమరవీరులు చూపిన కార్యదక్షత మరియు ప్రాణత్యాగము చేసిన 15 మంది అమరవీరులకు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు డిప్యూటీ రేంజ్ అధికారి లక్ష్మీకుమారి, ప్రొద్దుటూరు, రవిచంద్ర,ఫారెస్ట్ సెక్షన్ అధికారి, ఖాజీపేట, ఫారెస్ట్ బీట్ అధికారులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**చింతకొమ్మదిన్నె - సూర్య వాస్తవం:** మండలంలోని బుగ్గలేటి పల్లి - కొత్తపేట సమీపంలో వెలసిన గంగమ్మ తల్లికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే అమ్మవారికి అభిషేకాలు నిర్వహించిపట్టు వస్త్రాలతో అలంకరించారు. కోర్కెలు తీరిన భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని జంతుబలులు చేశారు. అనంతరం ఆలయప్రాంగణంలో గలపచ్చని చెట్ల మధ్య బంధుమిత్రులతో విందు భోజనాలను ఆరగించారు. అలాగే ఆలయ సమీపంలోని వీరభద్ర స్వామి, అక్కదేవతలు, వైద్యనాథేశ్వరుడు, ఆంజనేయస్వామి, సాయిబాబాలకు ప్రత్యేక పూజలను భక్తులు నిర్వహించారు.

# కల్యాణ వేడుకల్లో రెడ్యం సోదరులు



**మైదుకూరు - సూర్య వాస్తవం:** జమ్మలమడుగు పట్టణం, సంజామలమోటుకు చెందిన శ్రీమతి మాడెం గురు ప్రసాద్ దేవి -రామకృష్ణారెడ్డిల ఏకైక పుత్రిక చి.ల.సౌ గురు మమత, చి.సతీష్ రెడ్డిల కళ్యాణం జమ్మలమడుగు పట్టణం, తాడిపత్రి బైపాస్ రోడ్డు లోని శ్రీ సాయి శివాని కళ్యాణ మండపంలో జరిగింది. పై కళ్యాణ వేడుకల్లో వైసిపీ నేత, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, వైసిపీ నేత, కె.సీ కెనాల్ ప్రాజెక్ట్ వైస్-చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి, వైసిపీ మండల నేత,రెడ్యం ఆదినారాయణ రెడ్డిలు పాల్గొని కాబోయే నూతన వధూవరులను కలకాలం చూడముచ్చటైన జంటగా ఉండాలని అక్షింతలు చల్లి ఆశీర్వదించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తొండూరు - సూర్య వాస్తవం:** స్థానిక తొండూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో 1985-86లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. 38 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూమిరెడ్డి వెంకట రామిరెడ్డి శ్రీరాం రెడ్డి టిసి గంగిరెడ్డి అశ్వర్థరెడ్డి జి క్రిష్ణా రెడ్డి సుబ్బారెడ్డి ఈ ప్రొగ్రాం ఆర్గనైజర్ మల్లెల రామకృష్ణ రెడ్డి పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్‌గా రామ సుధాకర్‌రెడ్డి



**దువ్వూరు - సూర్య వాస్తవం:** మైదుకూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గా చాపాటి రామ సుధాకర్ రెడ్డి నియమితులయ్యారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రామ సుధాకర్ రెడ్డి నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి మైదుకూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గా నియమించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మైదుకూరు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తానని ఆయన తెలిపారు. మైదుకూరు నియోజకవర్గం కోఆర్డినేటర్ గా నియమితులైన చాపాటి రామ్మోహన్ రెడ్డిని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభినందనలు తెలిపారు.

# రామలింగేశ్వర స్వామికి అన్నాభిషేకం



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** స్థానిక రామేశ్వరంలో సాక్షాత్తు శ్రీరామచంద్రుడు ప్రతిష్ఠించిన రామలింగేశ్వర స్వామికి ఆదివారం కార్తీక మాస పూజలలో భాగంగా అన్నాభిషేకం నిర్వహించారు. ముందుగా ఆలయ మూలవిరాట్టులైన రాజరాజేశ్వరీ అమ్మవారికి, రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక గో క్షీర పంచామృత అభిషేకాలు, పూజలు, పుష్పాలంకరణ నిర్వహించారు. అనంతరం స్వామివారికి అన్నాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఉమామహేశ్వర స్వామి వార్షికోత్సవం

**చింతకొమ్మదిన్నె - సూర్య వాస్తవం:** మండలంలోని బయనపల్లి గ్రామంలో వెలసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి మొదటి వార్షికోత్సవ వేడుకలను సోమవారం నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త తిరుమల శెట్టి మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయాన్నే స్వామివారికి అభిషేకలతో పాటు పూలంకరణ చేయనున్నట్లు ఆయన తెలిపారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన సౌకర్యంతో పాటు, పలు సంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు. అనంతరం స్వామి వారు సాయంత్రం పల్లకిలో గ్రామంలోని పురవీధుల్లో ఊరేగింపు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

## ప్రజలకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో ప్రయోజనాలు

### - యువ నాయకుడు బచ్చల వీరప్రతాప్



**ప్రొద్దుటూరు – సూర్య వాస్తవం:** ప్రజలకు తెలుగుదేశంపార్టీ సభ్యత్వంతో ప్రయోజనాలు వున్నాయని యువనాయకుడు బచ్చల వీరప్రతాప్ తెలిపారు. ఆదివారం మండలంలోని గోపవరం పంచాయితీ ద్వారకానగర్ నందు ఇంటింటికి వెళ్లి తెలుగుదేశంపార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదుపై కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తూ సభ్యత్వ నమోదు చేయించారు. ప్రతి ఒక్కరూ 100 రూపాయలు చెల్లించి టిడిపి సభ్యత్వం పొందాలని, దీని ద్వారా 5 లక్షల భీమా, కార్యకర్త ప్రమాదవశాత్తు మరణిస్తే కుటుంబానికి ఆసరా వుంటుందని వివరించారు. కావున ప్రజలు పెద్ద సంఖ్యలో సభ్యత్వం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అర్కటవేముల కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు లక్ష్మణ్, శ్రీను, శ్రీనివాసులరెడ్డి, సుధాకర్ యాదవ్, గురివిరెడ్డి, పుల్లయ్య, కుళ్ళు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## రహదారి పక్కల ముళ్ల పొదలు తొలగించండి

### - వీఆర్డీఎస్ సురేంద్రారెడ్డి



**వీరబల్లి – సూర్య వాస్తవం:** వీరబల్లి నుండి వొంగిమల్లకు వెళ్లే రహదారిలో కంప చెట్లు ఏపుగా పెరిగి రోడ్డుపైకి వచ్చి ప్రయాణికులు ప్రమాదాలబారిన పడుతున్నారని విఆర్డిఎస్ సురేంద్రారెడ్డి తెలిపారు. గత నెలలో కురిసిన వర్షాలకు ముళ్ల పొదలు ఏపుగా పెరిగి పోయాయని ఉన్నతాధికారులు పరిశీలించి కంప చెట్లు తొలగించి ప్రమా దాలు జరగకుండ చూడాలని గ్రామస్తులు కోరుతున్నారన్నారు. అదేవిధంగా వీరబల్లి రాయచోటి రహదారిలో కూడా పిచ్చి మొక్కలు కంపచెట్లు ఎక్కువగా ఉన్నాయని ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రోడ్డుపక్కల ఉండే కంపచర్లను తొలగించి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆటో డ్రైవర్లు, గ్రామస్తులు వాపోతున్నారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



**చింతకొమ్మ దిన్నె – సూర్య వాస్తవం:** మండలంలో ఉన్న బుగ్గ వంక డ్యామ్‌లో శనివారం సాయంత్రం 5 గంటలకు దిన్నె మండలం, ఇప్పెంట గ్రామము, యానాది కాలనీకి చెందిన తాటిముక్కల అంకయ్య వయసు 54 సం., తండ్రి అన్నయ్య కులము యానాది అను అతను చేపలు పట్టడానికి బుగ్గ వంక డ్యామ్ వెనక నీటిలో దిగి ప్రమావశత్తు నీటిలో మునిగి మృతి చెందాడు దిన్నె పోలీసులు ఆదివారం మృత దేహాన్ని బయటకు తీసి శవ పరీక్ష నిమిత్తం కడప రిమ్స్ ఆసుపత్రి కి తరలించినారు. కడప రిమ్స్ హాస్పిటల్ నందు పోస్టుమార్టం చేసి కేసు దర్యాప్తు చేయడం అయినది.

## సీతారాముల కళ్యాణంలో లక్ష్మీప్రసాద్ రెడ్డి



**రాయచోటి – సూర్య వాస్తవం:** రాయచోటి మండలం దిగువ అబ్బవరం పరిధిలోని ఇందు కూరుపల్లెలో ఆదివారంజరిగిన సీతారాముల కళ్యాణ మహో త్సవానికి రాష్ట్రరవాణా,యువ జన క్రీడా శాఖ మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరు డు, టిడిపి నేత డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అంతకుముందే దిగువ అబ్బవరం చేరుకున్న ఆయనకు ఆ గ్రామ ప్రజలు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెన్నా నదిలో ఈతకు వెళ్లి మృత్యువాత



**చెన్నూరు – సూర్య వాస్తవం:** చెన్నూరు వాటర్ వాటర్ గండి వద్ద ఈతకు మృత్యువాత పడ్డ సంఘటన చోటుచేసుకుంది, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి, నెల్లూరు జిల్లా రాపూరు ఎస్సీ కాలనీకి చెందిన బిల్లిపాటి బాబు ( 35 ) సంవత్సరాలు మృతుడు కొద్ది రోజులుగా కడప తిలక్ నగర్ నందు నివాసము ఉండేవాడని తెలిపారు. కాగా మృతుడు ఆదివారం సాయంత్రం ఐదు గంటల సమయంలో తన కుటుంబ సభ్యులతో కలిసి విహారయాత్ర నిమిత్తం చెన్నూరు మండలం పరిధిలోని వాటర్ గండి వద్దకు వచ్చి తన కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసి తన బామర్ది అయిన రవికుమార్ అలాగే అనిల్ తో కలసి ముగ్గురు నీటిలో ఆడుకుందామని నీటిలో ఈతకు దిగి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోయినట్లు తెలిపారు. మృతదేహాన్ని కడప రిమ్స్కు తరలించి విచారణ చేసి కేసు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఉసిరికాయతో ఎన్నో లాభాలు..!





**దువ్వూరు – సూర్య వాస్తవం:** ఉసిరికాయలలో ఏన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. ఇది మన శరీరానికి పలు రకాలుగా మేలు చేయడమే కాకుండా ఎన్నో ఔషధ గుణాలను కూడా లభించేలా చేస్తుంది. అందుచేతన ఉసిరికాయ ఎన్నో ఆయుర్వేదం వంటి వాటిల్లో కూడా వాడుతూ ఉంటారు. ఇక జుట్టు సంరక్షణ వంటి వాటిలో కూడా ఎంతో సహాయపడుతుంది ఉసిరికాయలు. ఇంకా ఈ కాయలు, పలురకాలుగా మనకు ఉపయోగపడతాయి అందుచేతనే కనీసం వారానికి ఒకటైన తినమని వైద్యులు కూడా సలహా ఇస్తూ ఉంటారు. ఉసిరికాయలు పచ్చడి, ఉసిరి రసం ఇలా అనేక రకాలుగా చేసుకొని తింటూ ఉండవచ్చు. అయితే ఉసిరికాయల పొడి కూడా ఆరోగ్యానికి చాలా ఉపయోగపడుతుందని కొంతమంది నిపుణులు తెలియజేస్తున్నారు. పరగడుపున వీటిని తాగినట్లు అయితే ఎన్నో పోషకాలు కూడా అందుతాయి. అయితే ఇప్పుడు మనం ఉసిరి నీటిని ఎలా తయారు చేసుకోవాలి వాటి యొక్క ఆ ప్రయోజనాలను ఇప్పుడు మనం ఒకసారి తెలుసుకుందాం. ఉసిరికాయ రు నీటిని ఉదయం తాగితే జీర్ణ సమస్యకు సంబంధించి సమస్యలు కూడా తొలగిపోతాయి. అయితే మలబద్దక సమస్య అజీర్ణం, గ్యాస్ వంటి – సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారు ఉసిరి నీటిని తాగడం మంచిది,ఉసిరికాయ నీరు జుట్టుకు కూడా చాలా మేలు చేస్తుంది. ఇందులో ఉండే ఆమ్లనీరు రక్తాన్ని శుద్ధి చేయడంతో పాటు మన శరీరంలో ఉండే విషం మలినాలను కూడా తొలగిస్తుంది, దీనివల్ల మన ముఖంలో చాలా గ్లో వస్తుంది.. అంతేకాకుండా మొటిమలు, మచ్చలతో ఇబ్బంది పడుతున్న వారు ప్రతిరోజు ఒక ఉసిరి పండు తింటే వీటితోపాటు చుండ్రు సమస్య జుట్టు రాలే సమస్య కూడా దూరమవుతుంది. ఇక ప్రతిరోజు ఉసిరికాయ నీటిని తాగితే జీర్ణక్రియ వేగవంతం అవ్వడం వల్ల ఆహారాన్ని ఎక్కువగా తినకుండా చేస్తుంది దీంతో బరువు తగ్గుతారు. ఉసిరికాయలను బాగా ఆరబెట్టి వాటిని మిక్సీకి వేసి, ఆ పొడిని ప్రతిరోజు నీటిలో కలిపి తాగడం వల్ల పలు ఉపయోగాలు ఉంటాయిఅని పెద్దలు చెపుతున్నారు. ఉసిరికాయ లో యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. దీనివల్ల చాలా ఉపయోగాలు ఉంటాయని అందువల్ల ప్రతి ఒక్కరూ ఉసిరికాయలు తినాలని వైద్యులు, పెద్దలు చెపుతున్నారు.

## చతుర్ముఖ సింహ అవార్డుకు ఎన్నికైన భూమిరెడ్డి రవికళ్యాణ్



**మైదుకూరు – సూర్య వాస్తవం:** తెలంగాణ రాష్ట్రం కరీంనగర్‌లో జరిగే జాతీయస్థాయి, చతుర్ముఖ సింహ అవార్డుకు ఎన్నికైన భూమిరెడ్డి రవికళ్యాణ్ కళ, సామాజిక సేవ రంగాలలో సేవలను గుర్తిస్తూ ముంబై నేతాజీ సుభాష్ చంద్రబోస్ రాష్ట్ర రత్న అవార్డు గ్రహీత భూమిరెడ్డి రవి కళ్యాణ్ కు తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ ఫిలిం భవన్ వేదికగా జాతీయస్థాయి, చతుర్ముఖ సింహ అవార్డుతో సన్మానం. ఆంధ్రప్రదేశ్ కడప జిల్లా మైదుకూరు మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన భూమిరెడ్డి మనోహర్ భూమిరెడ్డి మార్తమ్మ దంపతుల చివరి కుమారుడు జాతీయ సేవా పథకం ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అవార్డు, ముంబై నేతాజీ సుభాష్ చంద్రబోస్ రాష్ట్ర రత్న అవార్డు గ్రహీత భూమిరెడ్డి రవి కళ్యాణ్‌కు జాతీయస్థాయి చతుర్ముఖ సింహ 2024 పురస్కారం శ్రీ ఆర్యాణి సకల కళా వేదిక (595/24) కరీంనగర్ వారి ఆధ్వర్యంలోనవంబర్ మాసంలో కరీంనగర్ వేదికగా భారతదేశ కీర్తి ప్రతిష్టలుపెంపొందించే విధంగా విద్య, వైద్యం వ్యవసాయం సాహిత్యం కళ, గానం, నాట్యం, విభిన్న విలక్షణ పర్యాటక సామాజిక సేవ ఇత్యాది రంగాలలో విశిష్ట సేవలు అందించిన ప్రతిభావంతులకు జాతీయ స్థాయి చతుర్ముఖ సింహ 2024 పురస్కారాలు అందజేస్తున్నట్లు వేదిక నిర్వాహకులు ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ అవార్డు ప్రదానంలో భాగంగా చతుర్ముఖ సింహ అవార్డుతో పాటు 19, 13 సైజు పురస్కార పత్రాన్ని గ్లిట్టర్ తో ఫ్రేమ్ చేయించి బంగారు పతకంతో సకలసన్మాన సత్కారాలతో అందజేయడం జరుగుతుందని తెలిపారు. భూమిరెడ్డి రవికళ్యాణ్ మైదుకూరు లోని శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజు డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ తెలుగు లెక్చరర్ గా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గా, కాజీపేట సాహిత్య డిగ్రీ కళాశాలలో తెలుగు లెక్చరర్ గా, శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ జాయింట్ సెక్రటరీగా జర్నలిస్టుగా మరియు కళా, సేవా రంగాలలో తనదైన శైలిని ప్రదర్శిస్తూ 23 సార్లు రక్తదానం చేయడం జరిగిందని సమాజసేవ దేశభక్తి ఊపిరిగా పనిచేస్తూ ముందుకు సాగుతున్నారని జాతీయస్థాయి చతుర్ముఖ సింహం అవార్డుకు ఎన్నిక కావడం ఎంతో సంతోషదాయకమని తెలిపారు.

## ముస్లిం ఐక్యవేదిక నూతన కార్యవర్గం ఏర్పాటు



**బంగారుపాళ్యం – సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం కమిటీ ఎన్నిక ఆదివారం బంగారుపాలెం మండలంలో ఒక కమిటీ హాల్ నందు నిర్వహించారు. ముస్లిం ఐక్యవేదిక పూతలపట్టు నియోజకవర్గం కమిటీ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ అహ్మద్ (బంగారుపాళ్యం), ఉపాధ్యక్షులు బలిజ పల్లి బాబు (బంగారుపాళ్యం), చాంద్ బాషా (ఐరాల), కార్యదర్శి మహాభూబ్ (యాదమరి), సంయుక్త కార్యదర్శి. రియాజ్ బాషా (సేటు), ఖాజా (పూతలపట్టు), షబ్బీర్ (తగ్గువారిపల్లి), కోశాధికారి. రహీమ్ (పూతలపట్టు), అధికార ప్రతినిది జిలాన్ బాషా, చందులాల్, ఏరాపల్లి గౌస్, సోషల్ మీడియా షామీర్, అడ్మినిస్ట్రేషన్ అల్తాఫ్ భాయ్, సభ్యులు బలిజపల్లి దిలీప్, మేస్త్రి అబ్దుల్లా, ఫయాజ్, జాకీర్, రాజా, గౌరవ అధ్యక్షులు ఏరాపల్లి ఉమ్మర్, గౌరవ సలహాధారులు మొగుల్ గఫ్ఫార్లను ఎన్నుకున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### - పాఠశాలకు ప్రింటింగ్ జిరాక్స్ మిషన్‌ను అందజేసిన పూర్వ విద్యార్థులు



**పత్తికొండ – సూర్య వాస్తవం:** మండలం పరిధిలో ని ఆర్ ఎస్ పెండేకల్ లో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988 సంవత్సరం నుంచి 1993 సంవత్సరం వరకు(1992బి93 పదో తరగతి) చదివిన విద్యార్థులు ఆదివారము పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని కన్నుల పండుగ లాగా ఘనంగా నిర్వహించారు. 32 సంవత్సరాల తర్వాత అలనాడు వారు చదివిన పాఠశాలలో వారికి విద్య నేర్పిన గురువుల సమక్షంలో సరస్వతి దేవి చిత్ర పటానికి పూలమాలలు వేసి, పూజా కార్యక్రమాలతో జ్యోతి ప్రజ్వల వెలిగించి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కలయికను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు నరేంద్ర, ఆనాటి గురువులైన పెద్ద తెలుగు బోధకులు షేక్. హుసేన్ సాహెబ్, డ్రాయింగ్ మాస్టార్ గోపాల్ శర్మ,పాఠశాల లైబ్రేరియన్ బోధకులు రాముడు,గణిత బోదకులు పెండేకల్ గంగన్న తదితర గురువులకు పూల మాలలు వేసి శాలవాలతో సత్కరించి పాఠశాల మేమెంటోలను అందజేసి వారి గురువులను ఘనంగా సన్మానించారు.పూజా కార్యక్రమాల తర్వాత వారితో పాటు పదో తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థులు తొమ్మిది మంది మరణించిన వారిని గుర్తు చేసుకుని మరణించిన తొమ్మిది మంది పూర్వ విద్యార్థులకు అశృనివాళులర్పించారు. పూర్వ విద్యార్థుల కలయిక సందర్భంగా పాఠశాలలో నిరంతర సేవలకు పాఠశాలకు బహుమానంగా పూర్వ విద్యార్థులు ప్రింటింగ్ ప్రెస్, జిరాక్స్ ప్రింటర్ ను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 1980 లో మాకు చదువుతో పాటు సమసమాజంలో నిత్యం జరుగుతున్న అంశాలను క్షుణ్ణంగా వివరించిన వైనం మాకిప్పటికి గుర్తుండి పోయాయాయని మేము మా జీవితంలో ఏస్థాయిలో ఉన్నా, ఏ రంగంలో ఉన్నా, ఎంతటి ఉద్యోగంలో ఉన్నా, మేమెంత పొజిషన్ లో ఉన్నామంటే కారణం,మాకు చదువు నేర్పిన గురువుల వలనే అని ఆ గురువులు నేర్పిన క్రమశిక్షణ గుణ పాఠాలే మాకు మా జీవితంలో నేర్పిన గొప్ప పాఠాలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అలనాటి పూర్వ విద్యార్థిని విద్యార్థులు, రాంపల్లి, రాంకొండ, ఆర్ ఎస్ పెండేకల్, పెండేకల్ ఆర్ ఎస్. ఇందిరాంపల్లి, చనుగొండ్ల, మారెళ్ల, బొంది మడుగుల, నల్లగుండ్ల, ముక్కెళ్ళ, తుగ్గలి పలు గ్రామాల నుంచి పాఠశాలకు వచ్చి చదువుకున్న పూర్వ విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు సతి సమేతంగా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీపీఐ నాయకుడు గంగన్న మృతి



**లేపాక్షి - సూర్య వాస్తవం:** లేపాక్షి మండల పరిధి సదాశివన్ కాలనీలో కామ్రేడ్ గంగన్న అంత్యక్రియలులో పాల్గొని కామ్రేడ్ గంగన్న బోతిక కాయనికి పూలమాలలు వేసిసంతాపం తెల్పిన సిపిఐ ఏఐటీయూ సీ ఏయే ఏస్ ఎఫ్ ఏ ఐ కె ఎస్ నాయకులు శివప్ప, దాదాపీర్, చంద్రశేఖరరెడ్డి, బాబు, చలపతి, గోవిందరెడ్డి, ఇస్మాయిల్, గోవిందు, మాట్లాడుతు కామ్రేడ్ గంగన్న మృతి పార్టీకి తీరని లోటు పార్టీలో గత 24 సంవత్సరాలు గా పని చేస్తూ అనేక ఉద్యమాలు పోరాటాలలో కీలకముగా పని చేసి కామ్రేడ్ ఐదుగల్లు సదాశివన్ కాలనీ బు పోరాటంలో కీలక పాత్ర వాహించడం అయినది. అలాగే కామ్రేడ్ నీలం రాజశేఖరరెడ్డి ఎన్ ఆర్ కాలనీ బు పోరాటంలో కీలక పాత్ర వహించడం అయినది. సిపిఐ మండల సహాయ కర్యదర్శిగా వ్యవసాయ కార్మికసంగం మండల కార్యదర్శిగా జిల్లా నాయకులుగా అనేక పదువులలో నిబదత క్రమశిక్షణతో కొనసాగిన నాయకుడుగా మంచి పేరు తో పార్టీలో చివరివరకు ఎర్రజెండా గంగన్నగా పేరు గవించబడినాడు. తను పుర గుడిసెలో కాపురం ఉంటూ పరమపదించినారు. జోహార్ జోహార్ కామ్రేడ్ గంగన్న లాల్ సలాం, లాల్ సలాం కామ్రేడ్ గంగన్న, రెడ్ సెల్యూట్ రెడ్ సెల్యూట్ కామ్రేడ్ గంగన్న, నీ ఆశయాలను కొనసాగిస్తాం. తెల్పుతూ ఈ కార్యక్రమంలో గౌతమ్ సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, వెంకటేష్, మారయ్య, గంగాధర్, సీ పీ ఐ ఏ ఐ టీ యూ సీ ఏయే ఏస్ ఎఫ్ ఏ ఐ కె ఎస్ కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని నివాలులు అర్పించారు.

## మైనార్టీ దినోత్సవ శుభాకాంక్షలు

**- శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ**



**అనంతపురం బ్యూరో - సూర్య వాస్తవం:** మైనార్టీ దినోత్సవం సందర్భంగా ముస్లిం మైనారిటీలకు, మత పెద్దలకు శింగనమల నియోజకవర్గము ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మాట్లాడుతూ టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ నుండి చంద్రబాబు వరకు ముస్లిం మైనారిటీలకు పలు సంక్షేమ పథకాలను అమలు చేసారని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఏర్పాటు, హజ్ హౌస్, సబ్సిడీ రుణాలు, దుల్హన్ పథకాలు, రంజాన్ తోఫా, కుట్టు మిషన్లు, మసీదుల మరమ్మతులుకు ఆర్థిక సహాయం, తదితర అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడమైనది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం లో హజ్ యాత్రికులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం, మసీదు ల నిర్వహణ కు 5 వేలు, చంద్రన్న మదర్శ నవీన విద్యా పథకం కింద 185 మదర్శలలో 555 మంది విద్యా వాలంటీర్ల నియామకం, ఉర్దూ బాషా పాఠశాలలో ఉపాధ్యాయుల నియామకం మొ. త్వరలోనే అమలు కానున్నాయని ఎమ్మెల్యే శ్రావణిశ్రీ తెలిపారు. అంతేకాకుండా ఈద్గా, స్మశానవాటికల కొరకు స్థలాలు ఇవ్వనున్నారని శ్రావణిశ్రీ పేర్కొన్నారు.

## ఘనంగా భార్గవ్ పుట్టిన రోజు వేడుకలు



**పామిడి - సూర్య వాస్తవం:** ఆదివారం రోజున అనంతపురం జిల్లా రిజిస్ట్రార్ స్టాంప్స్, రిజిస్ట్రేషన్ల శాఖ "జి .భార్గవ్" పుట్టిన రోజు సందర్భంగా పుట్టినరోజు వేడుకలులలో పాగొన్న పామిడి బీజేపీ యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రైజింగ్ రాజశేఖర్ గౌడ్ పామిడి మండల బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పూజారి లక్ష్మీదేవి, టీడీపీ యువ నాయకుడు జి కొట్టాల హరి యాదవ్, మర్యాద పూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా నాగేశ్వరరావు యాదవ్



**డోన్ - సూర్య వాస్తవం:** ఆంధ్ర ప్రదేశ్ జాతీయ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన శుభ సందర్భంగా వారిని సత్కరించడం జరిగినది, ఈ సందర్భంగా వారి మిత్రబృందం మాట్లాడుతూ నాగేశ్వరరావు భవిష్యత్తులో రాజకీయంగా ఎదిగి చట్టసభలకు ఎన్నిక కావాలని వారు కోరుకున్నారు, నాగేశ్వరరావు సప్త సభలకు ఎన్నికై బీసీల తరఫున బీసీల గొంతుకై బీసీల అభివృద్ధికి తోడ్పడాలని కోరుకున్నారు. నాగేశ్వరరావు చాలా కాలం నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లో కూడా ఉండి ఎందరో బీద ప్రజలకు తన శక్తివంతన లేకుండా సేవ చేయడం జరిగింది, తను ఎంచుకున్నటువంటి మార్గాన అత్యున్నతమైనటువంటి శిఖరాలకు చేరుకోవాలని వారి ఆకాంక్షించారు. భవిష్యత్తులో మంచి మంచి పదవులలో చూడాలని వారు ఆకాంక్షించారు శ్రీ ఎర్రసాని నాగేశ్వరరావు ని కలిసి శుభాకాంక్షలు అందజేసిన ఓంకార్ యాదవ్ రాముడు యాదవ్ నాగేంద్రయ్య యాదవ్, విజయ భాస్కర్ యాదవ్, సోమన్న, నాగేంద్రుడు పాల్గొన్నారు.

## హిందూ సాంప్రదాయంపై అవగాహన




**టెక్కలి - సూర్య వాస్తవం:** మండలం జయకృష్ణాపురం గ్రామంలో విశ్వహిందు పరిషత్ టెక్కలి మండల శాఖ ఆధ్వర్యంలో. బమ్మిడి శేషగిరి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. గ్రామంలో నగర సంకీర్తనతో, భగవత్ గీత పారాయణంతో ప్రారంభం చేసి హిందూ సాంప్రదాయం వాటి ప్రాధాన్యత, ప్రాముఖ్యత, గూర్చి ఆహ్వానితులు వివరించారు. ఈ సత్సంగ సమావేశం లో ముఖ్యులు తమ్మినేని ఆనందరవు యోగ గురువు విశ్వహిందు పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు గేదెల చంద్రశేఖర్, నరసింహస్వామీ, ప్రముఖ ప్రవచన కర్త రామకృష్ణ కరుణ రమణ సనపల కరుణ్ కుమార్, బమ్మిడి సోమేశ్వరరావు సత్తారు పాపారావు రోనంకి కృష్ణకుమారి, సత్తారు మల్లేశ్వరారావు కణితి మల్లేశ్వరరావు, బెండి మురళి, దవల మహేష్, దవల మల్లేశ్వరారావు సత్తారు గౌరీపతి, బమ్మిడి లక్ష్మణరావు, కణితి పాపారావు, కొప్పల ఉత్తరుడు, కొప్పల ప్రసాద్ పీసిని గౌరీ, భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ కాలువలు నిర్మించాలని వినతి పత్రం



**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం:** పత్తికొండ పట్టణంలో రోడ్ కటింగ్ చేసి డ్రైనేజ్ పబ్లిక్ యూరిన్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని బుధవారం పత్తికొండ రెవెన్యూ డివిజన్ అధికారి( ఆర్ డి ఓ) గారికి సిపిఐ బృందం వినతి పత్రం ఇస్తున్న సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య సిపిఐ మండల కార్యదర్శి డి రాజా సాహెబ్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు గురుదాస్ కారన్న పెద్ద ఈరన్న వినతి పత్రం ఇవ్వడం జరిగినది అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య సిపిఐ మండల కార్యదర్శి డి రాజా సాహెబ్ మాట్లాడుతూ పత్తికొండ పట్టణంలో గత బ్రిటిష్ కాలంలో ఉన్న జనాభాకు తగ్గట్టుగా రోడ్లు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి సౌకర్యం కల్పించి జీవనాన్ని కొనసాగించారు అయితే స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన పత్తికొండ పెరుగుతూ పట్టణంలో జనాభా ప్రజలు రోజు రోజుకి పెరుగుతూ వస్తూ ఉన్నది రోడ్లు మాత్రం బ్రిటిష్ వారి కాలంలో ఎంత ఎడల్పు ఉన్నదో అదే రోడ్ ఇప్పుడు ఉంటుంది పట్టణం పెరుగుతూ ప్రజల పెరుగుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా రోడ్లు వెడల్పు డ్రైనేజీ రోడ్డుకు ఇరువైపులా ఫుట్బాత్న ఏర్పాటు చేయాల్సిన అవసరం చాలా ఉన్నది ఇతర ప్రాంతాల్లో వసతులు కల్పించడం జరుగుతున్నది పత్తికొండలో మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు ఉన్నది పత్తికొండలో పట్టణంలో ఉన్న స్కూల్ పిల్లలు మరియు చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న స్కూలుకు పోయే పిల్లలు స్కూల్ పోవాలంటే బజార్లో వాహనాలు నిత్యం రద్దీగా ఉంటూ ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి మహిళలు వయసు మీద పడిన ముసలోళ్ళు ఏదో ఒక పని మీద రోడ్డు మీదకి రావాలంటే ప్రాణాల అరిచేతులు పెట్టుకొని నడవాల్సిన పరిస్థితి దాపరిచింది స్కూలు పోయిన పిల్లలు తిరిగి ప్రాణాలతో వస్తారో లేదని తల్లిదండ్రులు గుండె బరువుతో ఎదురుచూడాల్సిన పరిస్థితి పత్తికొండ పట్టణంలో నిత్యం ట్రాఫిక్ జామ్ తో సతమతంతో పట్టణ ప్రజలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నది పత్తికొండ పట్టణానికి ఇతర ప్రాంతాల నుండి గ్రామాల నుండి వివిధ పనుల కోసం రోజూ దాదాపు 10,000 మంది వచ్చి పోతూ ఉంటారు పత్తికొండ డివిజన్ కేంద్రం ఏర్పడిన తర్వాత మరింత తీవ్రంగా ఏర్పడింది పత్తికొండ పట్టణంలో మౌలిక సౌకర్యం లేక పబ్లిక్ యూరిన్ టాయిలెట్లు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు మగవారు రోడ్ సైడ్ న ఎక్కడబడితే అక్కడ యూరిన్ పోస్తు అవమానానికి గురవుతున్నారు ప్రధానంగా మహిళలు ఎక్కడ యూరనకు పోవడానికి లేకపోవడంతో వారు అలాగే బిగ్ పట్టుకుని ఉండడం ద్వారా అనారోగ్యం పాలవుతున్నారు మరియు ప్రభుత్వ కార్యాలయం అన్ని ఒకటే చోట ఉన్న కార్యాలయాలు ఆర్డిఓ .ఎమ్మార్వో. అగ్రికల్చర్ ఏడిఏ. అగ్రికల్చర్ ఏవో. సబ్ రిజిస్టర్. సబ్ ట్రెజరీ .పోలీస్ సర్కిల్ . పోలీస్ అర్బన్ కార్యాలయాలు ఒకే చోట ఉండడం ద్వారా ఆ కార్యాలలో పనిమీద రోజుకు దాదాపు 2 వేల మంది వస్తూ ఉంటారు మీరు టాయిలెట్ యూరిన్ వస్తే బిక్క పట్టుకొని ఉంటున్నారు టాయిలెట్ యూరిన్ పోవడానికి లేక మానసిక ఆందోళన చెందుతూ ఇబ్బందులు పడుతున్నారు మారుతున్న కాలానికి అనుగుణంగా ఇంత పెద్ద ఎత్తున టెక్నాలజీ వృద్ధి చెందుతున్న కాలంలో పత్తికొండ పట్టణంలో బ్రిటిష్ నాటి కాలంలో పరిస్థితులు తప్ప కనీసం మౌలిక సదుపాయాలు యూరిన్ పోవడానికి పబ్లిక్ టాయిలెట్ ఏర్పాటు చేయకపోవడం చాలా బాధాకరం అనేక ద పాలు ప్రభుత్వ అధికారుల దృష్టికి ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకుపోయిన దీని మీద దృష్టి సాధించడం లేదు మనిషికి మలమూత్రాలు విషసజ్జన వస్తే తీవ్రమైన వేదన బాధ కలుగుతున్నది తక్షణమే స్పందించి పత్తికొండకు వచ్చి పోయే ప్రజలకు సౌకర్యార్థం యురన్ టాయిలెట్లు రోడ్డు వెడల్పు ఫుట్బార్తు డ్రైనేజీ ఏర్పాటు చేసి వారు పడుతున్న మానసిక ఆందోళన నుండి విముక్తి కల్పించాలని లేనిపక్షంలో పట్టణ ప్రజలని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతావని వారి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వై ఎన్ వెంకట రాముడు జోలపురం కాశి ధృమూర్తి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగాన్ని కాపాడుకుందాం..!

**- రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరకు చట్టం తీసుకురావాలి**

**- ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి.రామచంద్రయ్య**




**పత్తికొండ - సూర్య వాస్తవం:** వ్యవసాయ రంగాన్ని కాపాడుకుందాం అని ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి.రామచంద్రయ్య పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏపీ రైతు సంఘం నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం నియోజకవర్గ అధ్యక్షులు పెద్ద ఈరన్న అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి. రామచంద్రయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ, కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు పూనుకుంటున్నాయని విమర్శించారు. దేశానికి అన్న వస్త్రాలను అందించే అన్నదాత రైతుల ఆత్మహత్యలను నివారించాలన్నారు. పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించేందుకు చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద 20 వేల రూపాయలు తక్షణమే రైతుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. రబీ సీజన్లో పంటలు సాగు చేసుకునేందుకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారానికి రాజకీయాలకు అతీతంగా కృషి చేద్దాం అన్నారు. నియోజకవర్గ అధ్యక్షులు పెద్ద ఈరన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య, నియోజకవర్గ కార్యదర్శి ఉమాపతి పాల్గొన్నారు. **నూతన కమిటీ ఎన్నిక:** ఏపీ రైతు సంఘం నియోజకవర్గ నూతన కమిటీని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి. రాజా సాహెబ్ ప్రకటించారు. నియోజకవర్గ అధ్యక్షులుగా ఉమాపతి, ఉపాధ్యక్షులుగా రామనాయుడు, నాగిరెడ్డి, పెద్ద ముని, ప్రధాన కార్యదర్శిగా బి. సురేంద్ర కుమార్, సహాయ కార్యదర్శులుగా సిద్ధ లింగప్ప, కాశీ విశ్వనాథ్, హనుమన్న, గౌరవ అధ్యక్షులుగా కారన్న, కోశాధికారిగా మద్దిలేటి ఎంపికైనట్లు తెలిపారు.

## కర్ణాటక మద్యం అమ్మితే కఠిన చర్యలు తప్పు

**- ఎన్ఫోర్స్మెంట్ సీఐ అన్నపూర్ణ**




**రాయదుర్గం - సూర్య వాస్తవం:** జిల్లా ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు అనంతపురం ఎన్ఫోర్స్మెంట్ సీఐ అన్నపూర్ణ రాయదుర్గం నియోజకవర్గం లో పలు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న బెల్ట్ షాపులపై ఆమె దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా కనేకల్ రాయదుర్గం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రం నుండి కర్ణాటక మద్యం 302 ఐ వాట్స్, 90 ఎం.ఎల్ ఎట్రా పాకెట్స్, ఒక ద్విచక్ర వాహనం, స్వాధీనం చేసుకున్నట్లు ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఫోర్స్మెంట్ సీఐ అన్నపూర్ణ మాట్లాడుతూ.. కర్ణాటక బార్డర్ లో గ్రామాలలో ఆదివారం బెల్ట్ షాపులు మద్యం షాపులపై తనిఖీలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ తనిఖీల్లో భాగంగా పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రం నుండి కర్ణాటక మద్యం తరలిస్తున్నారు తెలిపారు. ప్రభుత్వా నిబంధనలకు విరుద్ధంగా, కర్ణాటక మద్యం, అక్రమంగా బెల్ట్ షాపుల్లో మద్యం, ప్రభుత్వ రేట్ల కన్నా ఎక్కువ మద్యం అమ్మిన వారిపై కఠిన చర్యలు చేపడతామని ఆమె హెచ్చరించారు. జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రతి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎక్సేంజ్ వ్యవస్థ నిఘా ఉంచుతుందన్నారు. ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కు, ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు సమాచారం అందించిన వ్యక్తులను గోప్యంగా ఉంచుతామన్నారు. కర్ణాటక మద్యం తరలిస్తే వారిపై కేసులతోపాటు కఠిన చర్యలు చేపడతామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హరికృష్ణ, ఫణిందర్ నాథ్, వెంకట ప్రసాద్, సందీప్, శివానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**గుంతకల్లు టౌన్ - సూర్య వాస్తవం:** ఆదివారం గుంతకల్లు లయన్స్ క్లబ్ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వజ్రకరూరు గ్రామం ప్రభుత్వ సంక్షేమ బాలికల వసతి గృహం నందు రాము ఐ కేర్ మరియు ఆప్టికల్స్ వారి సౌజన్యంతో నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో 120 మంది బాలికలకు కంటి పరీక్షలు చేయగా నలుగురికి కంటి అద్దాలు అవసరమని ఆప్తాలమిక్ అసిస్టెంట్ జి దినేష్ డిఓఏ (రాము ఐ కేర్) నిర్ధారించారు. పిల్లలందరికీ కళ్ల గురించి సూచనలు తెలియజేశారు. కంటి చూపు నివారణే ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు వెళుతోంది అని లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ చక్కా జగన్ మోహన్ తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాలలో చేసే ఈ కార్యక్రమానికి నేను ఎల్లప్పుడూ ముందుంటానని లయన్స్ సభ్యులు లయన్ కృష్ణ తెలిపారు.

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించండి




**అనంతపురం - సూర్య వాస్తవం:** రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న విద్యా రంగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కారించాలని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ టి యు జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలల గడుస్తున్నప్పటికీ రాష్ట్రంలో ఉన్న 11 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని పరిష్కరించడంలో చొరవ చూపడం లేదన్నారు. 12వ పిఆర్సి కమిషన్ నియమించి, పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా 30% మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని, యువ గళం పాదయాత్రలో ప్రస్తుత విద్యా శాఖ మంత్రి ఇచ్చిన హామీ మేరకు జీవో నెంబర్ 117 ను వెంటనే రద్దుచేయాలని, సిపిఎస్ /జిపిఎస్ లను రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, పెండింగ్ లో ఉన్న 21 వేల కోట్ల రూపాయల బకాయిలను మంజూరు చేయాలని, ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి పాఠశాల సహాయకులకు జూనియర్ లెక్చరర్ లు గా పదోన్నతులు కల్పించాలని మున్సిపల్ ఉపాధ్యాయులకు పదోన్నతులు బదిలీలు వెంటనే చేపట్టాలని,జిపిఎఫ్ సౌకర్యాన్ని కల్పించాలని, జీవో నెంబర్ 84 ను సవరించాలని బదిలీలకు పదోన్నతులకు శాశ్వత కోడ్ చట్టం రూపొందించాలని డిమాండ్ చేశారు. ఆగిన మున్సిపల్ ఉపాధ్యాయుల ప్రమోషన్లను వెంటనే చేపట్టాలని, ఈహెచ్ఎస్ కార్డులు పూర్తిస్థాయిలో అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, మిగిలిన అన్ని మేనేజ్మెంట్లలో ఉపాధ్యాయులకు జీరో సర్వీస్ తో బదిలీలు పదోన్నతులు చేపట్టాలని, కస్తూర్బా గాంధీ ఉపాధ్యాయులకు ఎంటిఎస్ ను అమలు చేయాలని, 1998 2008 ఎంటీఎస్ ఉపాధ్యాయులకు పదవీ విరమణ వయసును 62 సంవత్సరాలకు పెంచాలని, దశలవారీగా వారిని రెగ్యులర్ చేయాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పదవీ విరమణ వలన ఉన్నత పాఠశాలలో ఏర్పడిన సబ్జెక్టు టీచర్ల కొరతను విద్యా వాలంటీర్లను నియమించి తీర్చాలని, 500 మంది విద్యార్థులు పైబడిన ఉన్నత పాఠశాలకు బోధ నేతర సిబ్బందిని నియమించాలని, ఉపాధ్యాయులకు బోధ నేతర పనులను తగ్గించాలని, ఎంఈఓ 1 ఎంఈఓ 2 లకు సమాన అధికారాలను ఇవ్వాలని, పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులకు పెన్షన్ సౌలభ్యాలు జాప్యం లేకుండా మంజూరు చేయాలని, ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం తో పాటు సమాంతరంగా తెలుగు ఉర్దూ కన్నడ మీడియంలను కూడా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎన్ రమణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సూర్యుడు, రాష్ట్ర కార్యదర్శి కె చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిలర్, రాష్ట్ర మున్సిపల్ ఉపాధ్యాయుల కన్వీనర్ ఫణి భూషణ్, రాష్ట్ర కౌన్సిలర్ శివయ్య ఆచారి, మహమ్మద్ రఫీ, ఉపాధ్యాయ వాణి, కో కన్వీనర్ కిషోర్, జిల్లా కార్యదర్శి మల్లిఖార్జున, మండల నాయకులు చంద్ర శేఖర్ స్వామి, రామక్రిష్ణ, ఆర్ కే నాయుడు, నరసింహులు, కృష్ణప్ప, రమేష్, వెంకటేష్ గంగాధర్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిప్పు సుల్తాన్ జయంతి వేడుకలు





**హిందూపురం టౌన్ - సూర్య వాస్తవం:** హిందూపురం పట్టణం లోని ముక్కడిపేట లో హ్యూమనిజం అజ్మతుల్లా ఖాన్ ఆధ్వర్యంలో అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ అధ్యక్షతన టిప్పు సుల్తాన్ జయంతిని ఘనంగా హిందూ ముస్లిం సోదరులు సంయుక్తంగా జరుపున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా సాధుచెట్టి సంఘం అధ్యక్షులు విశిష్ట అతిథి గా అఖిలపక్ష ఉద్యమ నాయకుడు బాలాజీ మనోహర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 12 మంది విద్యార్థులు టిప్పు సుల్తాన్ వేషధారణ మరియు ప్రసంగాలతో అలరించారు ప్రసంగీకులు మాట్లాడుతూ టిప్పు సుల్తాన్ దేశభక్తి మత సామరస్యం పరమత సహనం సోదరభావం వసుధైక కుటుంబాన్ని ఆచరించి చూపించిన పాలకుడు దసరా ఉత్సవాలను మైసూరు రాజ్యం ఉత్సవాలుగా ప్రపంచ దేశాలు ఒలింపిక్ క్రీడోత్సవాలు ఎలా జరుపుకొంటారో టిప్పు సుల్తాన్ మైసూర్ రాజ్య ఉత్సవాలను జరిపేవారు. మల్బరీ సాగు నీటి పారుదలకు ప్రోత్సహించి మద్యపానం నిషేధం విధించి ప్రజా పాలకుడిగా మరాఠా సైన్యం శృంగేరి మఠం ధ్వంసం చేస్తే శృంగేరి మఠం పునర్నిర్మాణం చేసాడు. టిప్పు సుల్తాన్ ఇప్పటికీ కర్ణాటక ప్రాంతం లోని ఓ దేవాలయం లో సలాం హారతి పేరిట టిప్పు సుల్తాన్ పేరిట మొదటి హారతి జరుగుతోంది ఆయన ఓ వర్గాన్ని ఊచకోత కోశాడు అనే అపవాదును సృష్టించారు. కొందరు మైసూరు రాజ్యంలో అంతర్యుద్ధం సృష్టించటానికి దేశ ద్రోహానికి పాల్పడితే ఆయన దారుణంగా అణిచివేశాడు. మైసూరు రాజ్యాన్నిఅంతర్యుద్ధం నుంచి కాపాడటానికి ప్రపంచంలో అంతరిక్షంలో ప్రయోగించే రాకెట్లను అబ్దుల్ కలాం నిర్మాణం చేస్తే బ్రిటిష్ సామ్రాజ్యానికి ఎదురుతిరిగి 250 సంవత్సరాల క్రితమే రాకెట్ తయారు చేసి బ్రిటిష్ వారితో పోరాడిన ధీశాలి టిప్పు సుల్తాన్ ఈ కార్యక్రమంలో సామాజిక సేవకులకు టిప్పు సుల్తాన్ వేషధారణ వేసిన విద్యార్థుల కు రక్త దాతలకు సామాజిక సేవకులకు అవార్డులు మెమెంటోలు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దండోరా నాయకులు ఆనంద్, లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్, మౌలానా ఇస్మాయిల్ మౌలానా ఉస్మాన్ ఘనీ మౌలానా తన్వీర్ అహ్మద్, మౌలానా వసీఉల్లా దాయి సాదిక్ ఉబెదుల్లా హుసేన్, ముస్తఫా ఖాన్, రియాజ్ అమానుల్లా హాజీ సుబహాన్, ముజ్జు అల్ హింద్ సలతనత్ ఏ ఖుదాదాత్ అతీక్ తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 5న హైందవ శంఖారావం



**పత్తికొండ - సూర్య వాస్తవం:** విజయవాడలో జనవరి 5 తేది జరిగే హైందవ శంఖారావం మహాసభల పై ఆదివారము నాడు పత్తికొండ లోని వాసవి కన్యకాపరమేశ్వరి కళ్యాణ మండపం లో సన్నాహక విస్తృత సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య వక్తగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆంధ్ర ప్రాంత సహా కార్యవాహ మాలపాటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 2025 జనవరి 5 వ తేదీన విజయవాడలో లక్షలాది మందితో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో హైందవ శంఖారావం పేరుతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతున్నదనీ యావత్ హిందూ సమాజం మొత్తం తరలి రావాలని పిలుపు ఇచ్చారు. బహిరంగ సభ ఉద్దేశ్యం దేవాదాయ శాఖ, దేవాలయాలలో పని చేస్తున్న అన్యమతస్తులను తొలగించాలని, దేవాలయ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండ ప్రభుత్వం చూడాలని, దేవాలయ పాలక మండళ్లలో రాజకీయ పార్టీలకు చెందని దైవ భక్తులనే నియమించి హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని కోరుతూ హైందవ శంఖారావం మూ పేరుతో బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఆర్ ఎస్ ఎస్ జిల్లా సహా వ్యవస్థ సహా ప్రముఖ్ రామలింగయ్య,విశ్వ హిందూ పరిషత్ పత్తికొండ ప్రఖండ అధ్యక్షులు వీరరాజు, విశ్వ హిందూ పరిషత్ ఆదోని జిల్లా సంఘటన కార్యదర్శి మేకల నల్లన్న, ఆర్ ఎస్ ఎస్ జిల్లా కార్యవాహ చంద్రశేఖర్, విశ్వనాథం జిల్లా ప్రచార ప్రముఖ్, హిందూ ధార్మిక సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న రాయదుర్గం పోలీసులు



**రాయదుర్గం - సూర్య వాస్తవం:** రాయదుర్గం పట్టణ పోలీసులు మానవత దృక్పథంతో పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థి కి వైద్యం కోసం ఆర్థిక సాయం అందించి, దుర్గం పోలీసులు మానవత్వం చాటుకున్నారు. రాయదుర్గం రూరల్ పరిధిలోని కాశీపురం గ్రామానికి చెందిన గౌతమ్ అనే విద్యార్థి ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతుండడం తెలుసుకున్న అర్బన్ సీఐ జయ నాయక్, ఎస్సై బాలరాజ్, పోలీసులు కలసి పదివేల రూపాయలను సిపిఐ పట్టణ కార్యదర్శి కోట్రేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ జయ నాయక్ మాట్లాడుతూ పోలీసులు ప్రజా సేవే కాదు, ప్రాణా పాయంలో ఉండే వ్యక్తులతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండే వ్యవస్థ పోలీస్ వ్యవస్థ అన్నారు. కాశీపురం గ్రామానికి చెందిన ప్రభాకర్ కుమారుడు గౌతమ్ రెండో తరగతి చదువుతూ ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్న విషయం మా దృష్టికి రాగా పోలీస్ రాయదుర్గం పరిధి నుండి పదివేల రూపాయలు అందించామన్నారు. గౌతమ్ అనే బాలుడు అనంతపూర్ సవేరా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్యం త్వరలో మెరుగుపడాలని భగవంతుని ప్రార్థిస్తున్నానన్నారు. విద్యార్థి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న రాయదుర్గం పోలీస్ శాఖ తక్షణమే ఆర్థిక సాయం అందించడం సంతోషకరమన్నారు. దాతలు ముందుకొచ్చి నిరుపేద కుటుంబానికి సహాయం చేసి చిన్నారిని కాపాడాలని ప్రతి ఒక్కరూ మానవత దృక్పథంతో ఆలోచించి ముందుకు రావాలని రాయదుర్గం సీఐ జయ నాయక్ పిలుపునిచ్చారు.

# టిప్పు సుల్తాన్ జయంతి వేడుకలు



**పామిడి - సూర్య వాస్తవం:** ఆదివారం రోజున గుంతకల్లు టౌన్ టిప్పు సుల్తాన్ ఇత్తహదుల్ ముస్లిమీన్ కమిటీ ఆహ్వానం మేరకు గుంతకల్లు పట్టణంలో టిప్పు సుల్తాన్ 275వ జయంతి సందర్భంగా గుంతకల్లు యువ నాయకులు, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ఆర్.పవన్ కుమార్ గౌడ్ ముఖ్యఅతిధిగా హాజరై టిప్పు సుల్తాన్ చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది. అనంతరం కమిటీ సభ్యులు పవన్ గౌడ్ కి శాలువాతో సత్కారించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిప్పు సుల్తాన్ కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు పట్టణం టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఈవో చంద్రశేఖర్‌కి సన్మానం

### - మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్రిమల చెన్నకేశవరెడ్డి



**పామిడి - సూర్య వాస్తవం:** పామిడి పట్టణంలో గతంలో ఈఓ గా విధులు నిర్వహించి వెళ్లిన చంద్రశేఖర్‌ని అనంతపురం పట్టణంలో ఈవో చంద్రశేఖర్ వారి స్వగృహములో సన్మానించిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, కత్రిమల సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, 4 వార్డ్ ఇంచార్జ్ ఈశ్వర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి వైస్ కన్వీనర్ శివారెడ్డి, 5 వార్డ్ కృష్ణారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, బోయ రామచంద్ర, బోయ రమణ, నీలకంఠారెడ్డి, జనార్దన్ రెడ్డి, సొరకాయల పేట నగేష్ యాదవ్, రజాక్ వలి, సాలెహ, ఎంఆర్ పిఎస్ ఓబులేసు, హరి మహారాజ్, సొంత మార్కెట్ గోపాల్ వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సూరి తల్లిని పరామర్శించిన చెన్నకేశవరెడ్డి



**పామిడి - సూర్య వాస్తవం:** హాస్పిటల్లో చికిత్స పొందుతున్న సూరి అమ్మను విషయం తెలుసుకున్న మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి అలాగే అనంతపురం పట్టణం హాస్పిటల్ వెళ్లి పరామర్శించారు. అనంతరం నాగేష్ యాదవ్ అక్క కుమారుడు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లి పరామర్శించి వాళ్ల కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు. ఇందులో భాగంగా కత్రిమల సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, 4 వార్డ్ ఇంచార్జ్ ఈశ్వర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి వైస్ కన్వీనర్, 5 వార్డ్ శివారెడ్డి5 వార్డ్ కృష్ణారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, రామచంద్ర, రమణ, నీలకంఠారెడ్డి, జనార్దన్ రెడ్డి, సొరకాయల పేట నగేష్, రజాక్ వలి, సాలెహ, ఓబులేసు, హరి మహారాజ్, గోపాల్ పరామర్శించారు.

# అక్రమంగా మద్యం షాపులు నిర్వహిస్తే చర్యలు

### - అనంతపురం నాలుగవ పట్టణ పోలీసులు



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం:** అనంతపురం పట్టణంలోని స్థానిక నందమూరి నగర్ లో బెల్ట్ షాప్ నిర్వహించేందుకు ఒక వ్యక్తి 50 మధ్య బాటిల్ లను తీసుకెళ్తుండగా అనంతపురం నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఏస్. అల్లా బకష్ కు వచ్చిన సమాచారం మేరకు నిందితుడని అరెస్ట్ చేసి అతని నుండి 7000 రూపాయల విలువైన 50 మద్యం క్వార్టర్ బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అతడిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు. అంతపురం నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా అక్రమంగా బెల్ట్ షాపు నిర్వహిస్తున్న గ్యాంబ్లింగ్, మట్కా వంటి నేరాలుకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. అసాంఘిక కార్యక్రమాల గురించి సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు.

# దాబా పై పట్టణ పోలీసుల దాడులు



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం:** అనుమతులు లేకుండా మద్యపాన నిర్వహిస్తున్న దాబాపై అనంతపురం నాల్గవ పట్టణ పోలీసులు దాడి చేశారు. అనంతపురం పట్టణంలో ఆదివారం నాడు రహదారిలో ఉన్న దాబాలలో అకస్మిక తనిఖీ నిర్వహించారు. అనుమతులు లేకుండా మద్యపాన సేవనలు నిర్వహించిన మద్యం విక్రయిస్తున్నట్లు తెలిసిన పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అనుమతి లేకుండ డాబలలో మద్యపానం చేయిస్తే చర్యలు తీసుకుంటామని డాబా యజమానులకు హెచ్చరించారు.

# కలెక్టరేట్ ఎదుట ధర్నాతో మోడీ కళ్లు తెరిపిద్దాం



**చిత్తూరు – సూర్య వాస్తవం:** దేశవ్యాప్తంగా రైతాంగ, కార్మిక విధానాలను కొనసాగిస్తున్న నిరంకుశ మోడీ ప్రభుత్వానికి కళ్లు జరిపించేందుకు ఈ నెల 26 న కలెక్టరేట్ల వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.కాటమయ్య పిలుపి చ్చారు. ఆదివారం చిత్తూరు ఎస్టియు కార్యాలయంలో ఏఐటియుసి నగర అధ్యక్షులు దాసరి చంద్ర అధ్యక్షతన కార్మిక, రైతు సంఘాల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాటమయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ప్రజలు మెజారిటి సీట్లు తగ్గించి తగు బుద్ధి చెప్పినప్పటికీ మోడీ యొక్క విధానాల్లో ఏమాత్రం మార్పు లేదని ప్రజా ఉద్యమాల ద్వారానే దారికి తెచ్చుకోవాలని పేర్కొన్నారు. ఈ దేశంలో అంబానీ అదానిల జపం చేస్తూ దేశ సంపద మొత్తం ఇద్దరు, ముగ్గురు కార్పొరేట్లకు అందులోనూ సొంత రాష్ట్రమైన గుజరాతీయులకు పట్టం గట్టడం దుర్మార్గమన్నారు. దేశ సంపద ముఖ్యంగా బ్యాంకింగ్ రంగంలో? 15 లక్షల కోట్లు కార్పోరేట్ల పారు బకాయిలు రద్దుచేసి, రైతాంగం చిన్న,చిన్న అప్పులను నడ్డి విరిచేలా దౌర్జన్యంగా వసూలు చేయడం చివరకు వారిని ఆత్మహత్యలకు పాల్పడేట్టు చేయడం మోడీ నైజంగా ఉందన్నారు. సంవత్సరం రోజులు రైతాంగం ఢిల్లీలో ఉద్యమిస్తే చివరకు తోకముడిచి క్షమాపణ కోరారు తప్ప తిరిగీ దొడ్డి దారిన ఆ చట్టాలను తీసుకొచ్చేందుకు పూనుకుంటున్నారని తెలిపారు. కనీస మద్ధతు ధర పంటలకు కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ అమలు చేసేందుకు నేటికీ ముందుకు రావడం లేదని పేర్కొన్నారు. రోజువారి రైతు లు వ్యవసాయం వదిలి పట్టణాలకు వలస వస్తున్నారని కేంద్ర ప్రభుత్వ చర్యలే దీనికి కారణమని భవిష్యత్తులో ఆహార భద్రత ముప్పు వాటిల్ల పోతుందని వాపోయారు.కార్మికులు ఎన్నో ఉద్యమాలకు పూనుకొని సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కుదించి నాలుగు చట్టాలుగా మార్పు చేయడం దారుణమన్నారు. కృత్రిమ మేధ, నానో టెక్నాలజీ కారణంగా రోజువారీ పని గంటలు 8 నుండి నాలుగు గంటలకు తగ్గించాల్సి ఉండగా దుర్మార్గంగా 12 గంటలకు పెంచడం కార్పొరేట్ల మేళ్ళు కోసమే నని అన్నారు పపప రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ టీ. జనార్ధన్ ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు ఎస్. నాగరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజానీకాన్ని సమీకరించి 26న కలెక్టరేట్ దిబ్బందనం చేస్తామన్నారు. జిల్లాలో మామిడి రైతులను, పాడి రైతులను మోసం చేస్తూ గిట్టుబాటు ధర లేకుండా చేస్తున్నారని పేర్కొన్నారు .విజయ డైరీని పునః ప్రారంభం, కోసం, చెక్కర ఫ్యాక్టరీని ప్రారంభించాలని ఉద్యమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేంద్ర ఓబుల్ రాజు దాసరి చంద్ర రమాదేవి విజయ్ గౌరి దామోదరం సురేంద్రనాథ్ సుబ్రహ్మణ్యం మున్నా ఏఐటిసి ఏఐటీయూసీ, సిఐటియు ఐ ఎఫ్ టి యు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించాలని నిరసన



**చిత్తూరు – సూర్య వాస్తవం:** గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సిని చేస్తూ 104 ఏంఎంయు ఎంప్లాయ్స్ యూనియన్ గా మేము గత 16 సంవత్సరాల నుండి వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సేవలు అందిస్తున్నాము. కోవిడ్ సమయంలోనూ ఆదేవిదంగా ఎన్నో భయంకరమైన తుఫాను సమయంలోనూ ఇటీవల విజయవాడ మునిగిపోయిన సందర్భంలోనూ అనేక ఎమర్జెన్సీ సమయాలలో కూడా ఎక్కడ విశ్రమించకుండా పనిచేస్తూ ప్రభుత్వాలకు నుంచి పేరు తీసుకొని వస్తు ఉద్యోగలుగా వ్యవస్థగా మేము నష్టపోతూ ఉన్నాము. గతంలో మేము జీఓ నెంబర్ : 3 మరియు 151 జీఓ లు ప్రకారం అవుట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న మమ్ములను గత ప్రభుత్వం 2020 జులై నుండి అరబిందో ఫార్మా ఫౌండేషన్ అనే సర్వీస్ ప్రొవైడర్ ఇచ్చి మరలా మమ్ములను ప్రైవేట్ సంస్థకు అప్పగించారు. త్వరలో ఏపీ సి ఓ ఎస్ లో మిమ్ముల్ని విలీనం చేస్తామని హామీ ఇచ్చి మాకు తీవ్రమైన అన్యాయం చేసింది. కూటమి ప్రభుత్వంలో అయినా మా సమస్యలు పరిస్కాక చూపించాలని మేము కోరుకుటున్నా ఇప్పటికీ మా సమస్యలు మీద ఆవేశమైన నిరసిన కార్యక్రమాలు ద్వారా మా సమస్యలు ప్రభుత్వము దృష్టికి తీసుకొని వస్తున్నాము. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలిగించకుండా సర్వీస్ లను నిలుపుదల చేయకుండా ఆదివారం నాడు అన్నీ జిల్లా కేంద్రాలలోనూ చార్నా నిర్వహిస్తున్నాము. ఇప్పడికి జీతాలు అందక అప్పులు చేసి కుటుంబాలను నెట్టుకొస్తున్నాము. ప్రభుత్వం నిర్వహించే అవుట్సోర్సింగ్ ఉద్యోగుల కన్నా తక్కువ జీతాలు తీసుకొంటూ డ్రైవరు మరియు డి.ఇ.ఓగా పనిచేస్తూ ప్రజలకు సేవా చేస్తూ మేము ఆర్థికంగా చాలా నష్టపోతున్నాము. కూటమి ప్రభుత్వం మా బాద ను అర్థం చేసుకుని నిత్యావసరాల ధరలు దృష్టిలో ఉంచుకోని జి.ఓ. నెల : 7 ప్రకారం మాకు వేతనాలు ఇప్పి అని కోరుకుంటూ ఉన్నాము. మా సమస్యలు పరిష్కారం కానీ యెడల తరువాత రోజుల్లో మా ఆందోళని కార్యక్రమాలు ఉన్నతం చేస్తామని తెలియచేస్తున్నాము.

**డిమాండ్స్:** 104 సర్వీస్‌లను పుదుత్వం గతం లో మాదిరి నిర్వహించి ప్రాదమిక ఆరోగ్య కేంద్రాలు ద్వారా నిర్వహించాలి. దీనిద్వారా అతి తక్కువ కర్చుతో కేవలం 50,000 రూపాయలుతో ఈ సర్వీస్‌లను నిర్వహించవచ్చు. బిటి యాజమాన్యం చెల్లించాల్సిన బకాము వేతనాలు వెంటనే చెల్లించాలి. 2020 తరువాత విదుల్లో చేసిన డ్రైవదు, డి.ఇ.ఓ లకు ఉద్యోగ బద్రత కల్పించ్ నెంబర్ ప్రకారం వేతనాల చల్లి చార్జ్. సంవత్సరాల నుండి యాజమాన్యం నిర్లక్ష్యం గా చెయ్యని ఇంక్రిమెంట్ లు అరియర్స్ రూపంలో ఇవ్వాలి. (ఆర్ ఓ ఆర్ డి ఎస్ సి) ద్వార నియమించబడి సుదీర్ఘం గా సేవలందిస్తున్న 376 మంది సీనియర్ డ్రైవరు లను ఇతర వైద్యశాఖ లో కాంట్రాక్ట్ పద్దతిలో నియమి ఆదేవరగా 74 మంది డ్రైవకులు ( ఆర్ ఓ ఆర్ డి ఎస్ సి) బ్వార నియామితులై ఎవరైతే ఉన్నారో వారికి ఎప్పుడు వారికి అర్హత వచ్చిందో అప్పటినుండి శ్లోబ్ అమలు చేయాలి క్లాటీ అమెలు చేస్తాము అని అంగీకరించిన వారికి వేతనాలు యాజమా నుంచి ఇప్పించాలి. పి.యస్.ఇ.యస్.ఐను యాజమాన్యం వాటా యాజమాన్యం చెల్లించే విదంగా దర్శల తీసుకోవాలి ఇప్పటి వరకు అక్రమంగా నసూలు చేసిన యాజమాన్యం వాటా మాకు ఇప్పించారి, గతంలో 104 లో ఎప్పుడు కూడా పి.యస్.కె.యస్.ఐ వాటాను యాజమాన్య నాలా యాజమాన్యమే కట్టిది. జి.ఓ. నెంబర్ : 4453 ప్రకారం (మాకు సిటీ అని ఎప్పుడు లేదు) వాహనాలకు పీరిన్ ఇన్సురెస్సీలు వెంటనే చేయించాలి.

# సమతా..మమతా వాది మౌలానా

- దేశ ఐక్యమత్యాన్ని కోరుకున్న సమైక్యవాది
- దేశభక్తికి మతాలు అడ్డు రావని నిరూపించిన మహెూన్నత వ్యక్తి
- ఆ మహనీయుని సేవలను స్మరించుకున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ



**చిత్తూరు – సూర్య వాస్తవం:** భారత స్వాతంత్ర దినోత్సవం కోసం పరితపించిన వ్యక్తిగా.., మత ప్రాతిపదికన భారతదేశం విడిపోవడాన్ని వ్యతిరేకించిన నిజమైన భారతీయునిగా.. కొనియాడబడుతున్న స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ విద్యావేత్త, దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్, గొప్ప సమత, మమత వాది అని కీర్తించారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని, భారత దేశ వ్యాప్తంగా జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటున్న నేపథ్యంలో. ఢిల్లీలో ఉన్న చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, అబుల్ కలామ్ ఆజాద్, భారతావనికి అందించిన సేవలను ఆదివారం స్మరించుకున్నారు. ఆయన వ్యక్తిత్వాన్ని ఆధునిక సమాజానికి తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. విద్యలేని వాడు వింతపశువే అనే సూక్తి అందరికీ తెలిసిందే. విద్యతోనే మనిషి అభివృద్ధి చెందుతాడనీ నిరూపించిన గొప్ప విద్యావేత్త కలాం అని కొనియాడారు. స్వాతంత్ర్యానంతరం, దేశ నిర్మాణంలో, దేశాభివృద్ధిలో మంచి విద్య ఎంత ముఖ్యమో ఆజాద్ స్వాతంత్ర్య క్రమంలో జనాలకు తెలియజేశారని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గుర్తు చేశారు. దేశంలో ఆధునిక విద్యా విధానాన్ని తీసుకురావడానికి కలాం తన వంతు కృషి చేశారని చెప్పారు. భారత జాతీయ విద్యా విధానంలో ఎన్నో విప్లవాత్మక మార్పులకు ఆనాడే బీజం వేసారని ఆయన తెలియజేశారు. ఆ మహానుభావుని ఆశయాలను భావితరాలకు అందించడమే మనం అబుల్ కలాం ఆజాదుకు అందించే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం కూడా ఆ విద్యావేత్త కలలను సాకారం చేసే దిశగా ముందుకు సాగడం శుభపరిణామన్నారు.

## సిమెంట్ బ్రిక్స్ ఫ్యాక్టరీ ప్రారంభం



**కనేకల్ – సూర్య వాస్తవం:** రాయదుర్గం నియోజకవర్గం కనేకల్ మండలం ఆలూరు గ్రామం వద్ద టిడిపి సీనియర్ నాయకుడు చాంద్ బాషా సిమెంట్ బ్రిక్స్ ఇటుకలు ఫ్యాక్టరీ ఓపెనింగ్ నీ రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు వచ్చి ఓపెనింగ్ చేశారు ఫ్యాక్టరీ ఓపెనింగ్ కు అనంతరం కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలందరికీ నాణ్యమైన ఇటుకలు అందించాలి ఈ ఫ్యాక్టరీ రోజురోజుకు అభివృద్ధి చెందాలని కోరుకున్నారు ఫ్యాక్టరీ ఓపెనింగ్ కు టిడిపి నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు చాంద్ భాషా మాట్లాడుతూ నాణ్యమైన ఇటుకలు తక్కువ రేటులో ప్రజలకు అందిస్తామని తెలియజేశారు.

## ఉచిత కంటి చికిత్స శిబిరం



**బంగారుపాళ్యం – సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండల పరిధిలోని మండల కార్యాలయంలో 11 వ తేదీ సోమవారం ఉదయం 9:30 గంటలకు ఉచిత కంటి చికిత్స శిబిరం శంకర నేత్రాలయ చెన్నై వారి ఆధ్వర్యంలో నిర్వహించబడునని ఇన్చార్జి మురళీకృష్ణ తెలియజేశారు. 12వ తేదీ మంగళవారం అరగొండ జడ్పీ హైస్కూల్ నందు ఉదయం 9:30 గంటలకు ఉచిత కంటి చికిత్స శిబిర కార్యక్రమం నిర్వహించబడనని మురళీకృష్ణ తెలిపారు. మండలం నందు ప్రజలకు ఎవరికైనాను కంటి యందు పొర, దూరపు చూపు, మెల్లకన్ను కంటిలో పువ్వు కంటి చూపు తగ్గిన వారికి ఈ శిబిరం నందు ఉచితంగా చికిత్స చేయబడునని, ఎంపిక చేయబడిన కంటి రోగులను శంకర నేత్రాలయ చెన్నై కంటి ఆసుపత్రి యందు వైద్యముతో పాటుఉచిత వసతి భోజన సౌకర్యం కల్పించబడునని తెలిపారు. రెటీనా గ్లోకోమా ఆక్యులో ప్లాస్టి చికిత్స ఉచితంగా చూడబడునని, మీరు చికిత్స కోసం చెన్నై వచ్చేటప్పుడు తోడుగా ఒక మనిషిని తీసుకురావాలని, మీ యొక్క ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకురావాలని ఇన్చార్జి మురళీకృష్ణ తెలియజేశారు.

## సీఆర్ రాజన్‌కు వన్నియకుల క్షత్రియ సంఘం నాయకుల సన్మానం



**చిత్తూరు – సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన సిఆర్ రాజన్ ను చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సత్కరిస్తున్న వన్నియకుల క్షత్రియ సంఘం నాయకులు త్రిమూర్తి, విజయ్ కుమార్, ఉదయ్ కుమార్, పాండియన్, శంకర్, వినాయకన్ తదితరులు.

## మేహజ్ అబిన్‌కు సన్మానం



**బంగారుపాళ్యం – సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం సెయింట్ మేరీ స్కూల్ 9వ తరగతి చదువు బాలిక మేహెజ్అభిన్ సైబర్ క్రైమ్ ఫై వ్యాసరచన పోటీలలో మండలంలో మొదటి స్థానం, జిల్లాలో రెండవ స్థానం సాధించింది.ఈ సందర్భంగా బంగారుపాళ్యం మండల ముస్లిం ఐక్యవేదిక ఆదివారం మధ్యాహ్నం సమావేశం ఏర్పాటు చేసి బాలికకు దుశ్యాలవతో సన్మానించి ఒక జ్ఞాపికను అందజేశారు.తమ కులంలో ఇలాంటి బాలిక పై చదువుల కోసం మేమందరం కలిసి కూడా తమకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందజేస్తామని ముస్లిం ఐక్యవేదిక తెలిపింది. కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయి ముస్లిం ఐక్యవేదిక నాయకులు షౌకత్,అన్ను, ఎర్రేపల్లి ఉమ్మర్ బాయ్, బలిజపల్లి బాబు రియాజ్ భాయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## శాలివాహనుల సర్వసభ సమావేశం



**చిత్తూరు – సూర్య వాస్తవం:** చిత్తూరు లో ఎస్ ఎం వి కళ్యాణ మండపం లో ఆదివారం నిర్వహించిన శాలివాహన కులస్తులు సర్వసభ్య సమావేశం. కమిటీ సభ్యత్వ ఎంపిక పూర్తిస్థాయిలో కమిటీ సభ్యులను నియామకం జరుపుట గురించి జిల్లాలో కమ్యూనిటీ హాల్ భవనములకు స్థల సేకరణ జిల్లాలో గల ప్రముఖ పుణ్యక్షేత్రం కాణిపాకంలో సత్రము నిర్మాణం కొరకు సేకరించుట విషయంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సంక్షేమ పథకాలు పై అవగాహన కల్పించుట తద్వారా నియోజకవర్గాల అధ్యక్ష కార్యదర్శులను నియమించుట విషయంగా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిశేషయ్య తెలిపారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ అడ్వకేట్ దామోదరం, సభ్యులు కే.దేవరాజులు, మల్లయ్య, సిహెచ్ రత్నశేఖర్, ఉదయ్ కుమార్, వెంకటేశ్వర్లు, నాగరాజు, దామోదరంహరి, చలపతి, ఎన్ ఎస్ టి వి రిపోర్టర్ కుమ్మర బాలాజీ, కుమ్మర సంఘ నాయకులు, మహిళలు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రెవెన్యూ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**చిత్తూరు – సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గంలో 15 మంది సభ్యులతో నాయకులను, సభ్యులను ఎన్నుకున్నారు.

**జిల్లా రెవిన్యూ అసోసియేషన్ నూతన కార్య వర్గం:** 1. ఎస్.ఎం. హుస్సేన్ ప్రెసిడెంట్ డిస్టిక్, 2. జి.పి పార్ధసారథి అసోసియేట్ ప్రెసిడెంట్ డిస్ట్రిక్ట్, 3. ఇబ్రహీం వైస్. ప్రెసిడెంట్ 1/ డిస్ట్రిక్ట్, 4. వి. ఎం. సరిత వాయిస్ ప్రెసిడెంట్ 2/ డిస్ట్రిక్ట్, 5. అశోక్ వైస్ ప్రెసిడెంట్ 3/ డిస్ట్రిక్ట్, 6. పన్నీర్ సెల్వం ట్రెజరర్ 7.సుధాకర్ జనరల్ సెక్రటరీ, 8. చంద్రశేఖర్ జాయింట్ సెక్రటరీ –1, 9. కిరణ్ కుమార్ జాయింట్ సెక్రటరీ –2, 10. జీవరత్నం జాయింట్ సెక్రటరీ –3, 11. గోపీనాథ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, 12. జె.ప్రవీణ్ కుమార్ ఈసీ మెంబర్, 13. మహేశ్వరి ఈసీ మెంబర్, 14. మధుసూదన్ ఈసీ మెంబర్, 15. ఫణి కుమార్ ఈసీ మెంబర్.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )